RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :339 సోమవారం, ఏప్రిల్ 6, 2026, పేజీలు -20 వెల :5/-

## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి
## అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. పాలనా సౌలభ్యం, స్థానిక గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ విలీనం అత్యవసరమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్–తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. - మిగతా2లో

## రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హై కోర్టు...
# శంకుస్థాపన చేసిన సీజేఐ

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్–2 భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ అంకురార్పణ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంటే కులమతాలకు అతీతంగా ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమేనని అన్నారు. - మిగతా2లో




## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్..
## 100 ఎకరాల్లో టీజీఎస్ఆర్టీసీ ప్రణాళిక




తెలంగాణ పత్రిక ప్రతినిధి :

హైదరాబాద్ నగర వ్యవస్థను ఆధునికీకరించే దిశగా టీజీఎస్ ఆర్టీసీ కీలక అడుగు వేస్తోంది. జీడిమెట్ల సమీపంలోని గాజుల రామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సుల వల్ల - మిగతా2లో

## ఆయనను జైలుకు పంపుతాం:
## అసోం సీఎం పై రాహుల్ ధ్వజం



తెలంగాణ పత్రిక ప్రతినిధి : అస్సాం ముఖ్యమంత్ర హిమంత బిశ్వా శర్మ పై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన అత్యంత అవినీతిపరుడని, విద్వేషాలు వ్యాప్తి చేస్తున్న ముఖ్యమంత్రి అని ఆరోపించారు. తమ పార్టీ బబ్బర్ షేర్‌లు ఆయనను జైలుకు - మిగతా2లో

## ఏ ఎన్నికలు జరిగినా ఏ పార్టీతో పొత్తు
## పెట్టుకోం: టీ బీజేపీ చీఫ్



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

రాష్ట్రంలో ఏ ఎన్నికల్లో జరిగిన బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఏ పార్టీతో బీజేపీ పొత్తు పెట్టుకోదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఆదివారం జనగామలో టీ బీజేపీ చీఫ్ ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ.. - మిగతా2లో

## మమతా బెనర్జీకి కౌంట్‌డౌన్ మొదలైంది

తెలంగాణ పత్రిక ప్రతినిధి : పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మరింత వెడెక్కింది. కూచ్ బిహార్‌లో ఆదివారం నాడు జరిగిన మెగా ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్‌లోని మాల్దా, సందేశ్‌కాళి ఘటనల పై ప్రధాని విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో 'మహా ఆటవిక రాజ్యం' నడుస్తోందని, ఈ ఘటనలను టీఎంసీ బాధ్యత వహించాలని అన్నారు. బెంగాల్‌లో మమతా బెనర్జీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని పేర్కొన్నారు. జోక్యం చేసుకున్నప్పటికీ పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితి చాలా దారుణంగా తయారైందని ప్రధాని విమర్శించారు. - మిగతా2లో



## హైదరాబాద్ కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ డైవర్షన్

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఆదివారం ట్రాఫిక్ డైవర్షన్స్ చేశారు పోలీసులు. వాహనాల మళ్లింపు ప్రభావం ట్రాఫిక్‌పై ఏ విధంగా ఉంటుందనేది అంచనా వేసేందుకు నేడు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్, ఉన్నతాధికారులు నగరవాసులకు కీలక సూచనలు చేశారు. - మిగతా2లో



## కోల్‌కతానూ కొట్టగలం.. పాక్ విదేశాంగ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

భవిష్యత్తులో భారత్ తమ పై దాడులకు పాల్పడితే.. కోల్‌కతాను కూడా లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరించారు. ఇటీవల భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ ఇరాన్ యుద్ధాన్ని సాకుగా తీసుకుని పొరుగు దేశం ఏదైనా - మిగతా2లో


## కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు..
## తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి :తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో వేగం పెంచారు. ఈ నెల 25వ తేదీన పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ఆమె, దానికి 'తెలంగాణ రాష్ట్ర సమితి' (టీఆర్ఎస్) - మిగతా2లో



## ప్రత్యేక బలగాలు,డజన్ల కొద్దీ విమానాలు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి : శత్రు భూభాగంలో తమ ఎయిర్‌మెన్ చిక్కుకు పోయినప్పుడు యూఎస్ సాహసోపేతమైన ఆపరేషన్‌ను నిర్వహించి అతన్ని రక్షించింది.దేశ చరిత్రలోనే తొలిసారి శత్రు భూభాగంలోకి వెళ్లి అత్యంత సాహసోపేతమైన ఈ ఈపరేషన్‌ను తమ సైన్యం - మిగతా2లో



## మత్తు పదార్థాలు సేవిస్తూ
## అడ్డంగా బుక్కయ్యారుగా..

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

మహానగరంలో మరో డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. పార్టీపై రైడ్ చేసి మాదక ద్రవ్యాలు సేవిస్తున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందుతుల్లో డీజే ప్లేయర్, వ్యాపారుల తోపాటు ఓ మోడల్ కూడా ఉన్నారు. ఈ మేరకు హైదరాబాద్ ఈగట్ టీమ్ ఓ ప్రకటన విడుదల చేసింది. గోల్కొండలోని తారామతి బరదారిలో శనివారం అర్ధరాత్రి - మిగతా2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



## రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు... శంకుస్థాపన చేసిన సీజేఐ

-మొదటిపేజీ తరువాయి

"ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు చివరి ఆశ, నమ్మకం న్యాయస్థానమే. అటువంటి న్యాయస్థానాన్ని నిర్మించే అవకాశం మా ప్రభుత్వానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త హైకోర్టు భవనం ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుందని, న్యాయం కోసం వచ్చే పేదలు, బలహీనులకు భరోసా ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ అంశంపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్.. 100 ఎకరాల్లో టీజీఎస్‌ఆర్టీసీ ప్రణాళిక

-మొదటిపేజీ తరువాయి

నగరంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ఈ టెర్మినల్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ఇటీవలే టీజీఎస్‌ఆర్టీసీకి 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ స్థలంలో అంతర్రాష్ట్ర, సిటీ బస్సుల కోసం వేర్వేరు టెర్మినల్స్ నిర్మించనున్నారు. ఇందులో భాగంగా సుమారు 30 ఎకరాలను అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల కోసం, మరో 20 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలు, షాపులతో కూడిన సిటీ బస్ టెర్మినల్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఇక్కడి నుంచే నగరంలోని అన్ని ప్రాంతాలకు బస్సులు నడపనున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 10 ఎకరాల్లో ఎలక్ట్రిక్ బస్సు డిపో, 15 ఎకరాల విస్తీర్ణంలో ఈవీ బస్సుల కోసం ప్రత్యేక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ బృహత్ ప్రణాళిక పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే హైదరాబాద్ శివారు ప్రాంతం నుంచి నగర రవాణా వ్యవస్థ మరింత పటిష్టం కానుంది.

## ఏ ఎన్నికలు జరిగినా.. ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం: టీ బీజేపీ చీఫ్

-మొదటిపేజీ తరువాయి

అధికార కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఒక్కటి నెరవేర్చలేదని మండి పడ్డారు. రాష్ట్రంలో అన్ని విధాల ఈ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లి తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రమే నగదు ఇస్తుందని వివరించారు. రాష్టంలో ఎక్కడ చూసినా అవినీతి పేరుకు పోయిందంటూ ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో ఎవ్వరు కూడా తృప్తిగా లేరన్నారు. ప్రపంచంలో అన్ని దేశాల ప్రజలు యుద్ధాలతో ఇబ్బంది పడుతున్నారు కానీ.. దేశంలో మోదీ నాయకత్వంలో మాత్రం ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ కొరత లేకున్నా గ్యాస్, పెట్రోల్ కొరత ఉందంటూ ఫేక్ ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌పై ఎన్ రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో లాక్ డ్రైన్లు, బ్రేక్ డౌన్లు ఉండవని ఎన్ రాంచందర్ రావు తెలిపారు.

## కోల్‌కతానూ కొట్టగలం.. పాక్ విదేశాంగ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు..

-మొదటిపేజీ తరువాయి

ఇరాన్ యుద్ధాన్ని సాకుగా తీసుకుని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. రాజ్‌నాథ్ వ్యాఖ్యల పై తాజాగా పాకిస్థాన్ మంత్రి స్పందించారు. తన స్వస్థలమైన సియాల్‌కోట్‌లో ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడారు. 'భవిష్యత్తులో భారత్ మాపై దాడులకు పాల్పడితే.. కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటాం. మేం చేసే ప్రతి దాడిని కోల్‌కతా వరకు తీసుకెళ్తాం. ఎక్కడో ఒక చోట కొందరి మృతదేహాలను పడేసి.. వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా బూటకపు ఆపరేషన్లు చేయడం భారత్‌కు అలవాటు' అంటూ ఖవాజా పేర్కొన్నారు. అయితే ఆయన తన వాదనలకు బలం చేకూర్చేలా ఎలాంటి ఆధారాలనూ చూపించలేకపోయారు. గతేడాది ఏప్రిల్ నెలలో ఉగ్రవాదులు పెహల్గామ్‌లో అత్యంత హేయమైన ఘాతుకానికి పాల్పడ్డారు . పర్యాటకుల మతం తెలుసుకుని మరీ కాల్పులు జరిపారు. ఈ ఘటన జరిగి దాదాపు ఏడాది కావస్తున్న సమయంలో తాజాగా రాజ్‌నాథ్ స్పందించారు. 'పహల్గామ్‌లో ఉగ్రవాదులు మతం ఆధారంగా ప్రజలను లక్ష్యంగా చేసుకుని దాడి చేశారు. ఈ దాడి కేవలం భారతదేశంపైనే కాదు, దేశ సామాజిక ఐక్యత, సామాజిక వ్యవస్థపై కూడా జరిగింది' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# ఆయనను జైలుకు పంపుతాం అసోం సీఎం పై రాహుల్ ధ్వజం

-మొదటిపేజీ తరువాయి

తమ పార్టీ బబ్బర్ షేర్‌లు ఆయనను జైలుకు పంపుతారనే విషయం సీఎంకు తెలుసునని పేర్కొన్నారు. అస్సాంలోని బిశ్వనాథ్‌లో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ, తమ పార్టీ అస్సాంలోని ఆరు కమ్యూనిటీలకు ఎస్సీ/ఎస్టీ హోదా కల్పిస్తుందని హామీ ఇచ్చారు. మేము చాలా స్పష్టంగా చెబుతున్నారు. అస్సాంలోని 6 కమ్యూనిటీలకు ఎస్సీ, ఎస్టీ హోదా ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పాం. టీ కార్మికులకు రోజుకు రూ.450 వేతనం ఇస్తాం. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తక్కువ సమయంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. ఆరు ప్రధాన నిర్ణయాలు అమలు చేస్తాం. ప్రతి మహిళకు ఎలాంటి షరతులు లేకుండా వారి అకౌంట్లలోకి నెలవారీ ఆర్థిక సాయం జమచేస్తాం. వ్యాపారం చేసుకోవాలనుకుంటే రూ.50,000 ఇస్తాం. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే జుబీన్ గార్గ్ కేసులో నిందితులపై చర్యలు తీసుకుంటాం' అని రాహుల్ చెప్పారు. ఢిల్లీ కంట్రోల్‌లోనే అస్సాం పాలన సాగుతోందని రాహుల్ విమర్శించారు. నరేంద్ర మోదీని ట్రంప్ నియంత్రిస్తుంటే, మోదీ, అమిత్‌షా కలిసి అసోం సీఎంను నియంత్రిస్తున్నారని, ఢిల్లీ నుంచే పాలన సాగిస్తున్నారని అన్నారు. హిమంత బిశ్వ శర్మ పెద్ద తప్పు చేశారని, ఆయన కుటుంబ సభ్యులను కూడా అవినీతిలో దింపారని అన్నారు. దీనిపై తాము చర్యలు తీసుకుంటామని చెప్పారు. అస్సాం ప్రజల ఐక్యతకు జుబీన్ గార్గ్ జీవితాంతం పాటుపడ్డారని, ఎవరితోనే ఆయన అనుచితంగా ప్రవర్తించలేదని చెప్పారు. హిమంత క్షమాపణలు చెప్పినప్పటికీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనను విడిచిపెట్టేది లేదని అన్నారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# మమతా బెనర్జీకి కౌంట్‌డౌన్ మొదలైంది మోదీ

-మొదటిపేజీ తరువాయి

బెంగాల్ ప్రజలను టీఎంసీ లూటీ చేసిందని, మే 4న ఫలితాలు వచ్చిన తర్వాత టీఎంసీ ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. కేంద్రలోని బీజేపీ ఇంతవరకూ 3 లక్షల మంది సోదరీమణులను కరోడ్‌పతి దీదీలను చేసిందని, దేశం కోసం తీసుకుంటున్న నిర్ణయాల్లో మహిళలకు ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇందుకోసం తమ ప్రభుత్వం మహిళలకు లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టం తెచ్చిందని చెప్పారు. ఇందువల్ల 2020 లోక్‌సభ ఎన్నికల నుంచి పశ్చిమబెంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా మహిళలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరుపుతున్నామని చెప్పారు. మన తల్లులు, సోదరీమణులకు 40 ఏళ్లుగా చట్టసభల్లో రిజర్వేషన్ హక్కు లేకుండా పోయిందని, ఇంకా జాప్యం జరగడం సరికాదని అన్నారు. జనాభా నియంత్రణను సమర్ధవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు ఇందువల్ల ఎలాంటి నష్టం జరగదని, అన్ని రాష్ట్రాలు, అందరి హక్కుల పరిరక్షణ జరుగుతుందని భరోసా ఇచ్చారు.

**టీఎంసీ సిండికేట్‌కు భయపడొద్దు**

పోలింగ్ రోజున టీఎంసీ గూండాలకు భయపడవద్దని, చట్టాన్ని నమ్మండని మోదీ కోరారు. మే 4న టీఎంసీ పాలన ముగియగానే ఆ పార్టీ గూండాలు, సిండికేట్లపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. చొరబాటుదారులను కాపాడేందుకే ఎస్ఐఆర్ ప్రక్రియను టీఎంసీ వ్యతిరేకిస్తోందని, రాబోయే ఎన్నికలు టీఎంసీ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని, ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని కోరారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను ఎన్నికల కమిషన్ స్వేచ్ఛగా, సజావుగా నిర్వహిస్తుందనే నమ్మకం తనకు ఉందని అన్నారు. కాగా, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# హైదరాబాద్ కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ డైవర్షన్..

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ మాట్లాడుతూ 'ఓల్డ్ సిటీ, న్యూసిటీని కలిపే ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ సాఫీగా సాగటమే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టాం. మొదట్లో రెండు ఏళ్ల లోపే ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు పూర్తి చేస్తామని చెప్పాం. కానీ ట్రాఫిక్ సమస్యని దృష్టిలో పెట్టుకొని సంవత్సరానికే పూర్తి చేసేలా పనులు జరుగుతున్నాయి' అని చెప్పారు. అలాగే నేడు ట్రయల్ రన్‌లో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న ప్రధాన జంక్షన్లు.. బసవతారకం, అగ్రసేన్, సీవీఆర్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద ట్రాఫిక్‌ను తగ్గించే విధంగా ఫ్రీ లెఫ్ట్‌లు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) జోయల్ డేవిస్ తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించే అంశాలను గుర్తించి, వాటిని తొలగించే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈరోజు ఫలితం ఆధారంగా మరో వారం ఈ వన్ వే పెట్టాలా, వద్దా? అనేదీ నిర్ణయిస్తామని వెల్లడించారు. నగర ప్రజలు, వాహనదారులు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు. అయితే, నేడు ట్రాఫిక్ డైవర్షన్‌తో నగరవాసులు కొంత గందరగోళానికి గురయ్యారు. ముఖ్యంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో రోడ్ నంబర్ల విషయంలో స్పష్టత లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం రోజే ట్రాఫిక్ ఇంతగా ఉంటే పని దినాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇది కేవలం ట్రయల్ రన్ మాత్రమేనని, వచ్చే వారం రోజుల్లో పూర్తిస్థాయి అమలుపై నిర్ణయం తీసుకుంటామని ట్రాఫిక్ అధికారులు చెబుతున్నారు. ట్రాఫిక్ డైవర్షన్స్‌పై నిరంతరం అవగాహన కల్పిస్తామని, పోలీసుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు.. తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు

-మొదటిపేజీ తరువాయి

"పాత పేరు, కొత్త జెండా, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తాను" అని ఆమె చెప్పడం ఈ చర్చకు మరింత బలాన్నిచ్చింది. దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది. కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ పార్టీ, 'భారత రాష్ట్ర సమితి' (బీఆర్ఎస్)గా మారడంతో ప్రస్తుతం టీఆర్ఎస్ పేరు ఎవరైనా వాడుకోవచ్చని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌తో పాటు టీఆర్ఎస్ పేరుతో ముడిపడిన భావోద్వేగాలను తనవైపు తిప్పుకోవాలనేది ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. అయితే, పార్టీ పేరు టీఆర్ఎస్ అయినా జెండాలో మాత్రం గులాబీ రంగు ఉండదని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల పునాదిపై నడుస్తుందని, 'బిహార్ సిద్ధాంతాలకు' తమ పార్టీలో చోటుండదని స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం తెలంగాణ జాగృతి బృందం ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద 'తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ' పేరుతో ప్రక్రియ ప్రారంభించింది. తమకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీ అని కవిత ప్రకటించారు. అదే సమయంలో బీఆర్ఎస్‌ను 'ధనిక పార్టీ'గా ఆమె అభివర్ణించారు. పార్టీ ఆవిర్భావం రోజున అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, ఉద్యమకారులతో కలిసి వేదికను పంచుకుంటామని తెలిపారు. డీఎస్పీ విశారదన్ మహరాజ్‌తో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో సిద్దిపేట లేదా గజ్వేల్‌లో మహిళా రిజర్వేషన్లు అమలైతే అక్కడి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కవిత సూచనప్రాయంగా తెలిపారు. ఆడబిడ్డకు ఓటేయడం అనేది ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కేసు కొట్టివేతను ఉద్దేశిస్తూ.. "అదృష్టవంతుడిని ఎవరూ ఆపలేరు, ప్రకృతి నాకు సహకరిస్తోంది" అని ఆమె అన్నారు.

# ప్రత్యేక బలగాలు, డజన్ల కొద్దీ విమానాలు..

-మొదటిపేజీ తరువాయి

ఇది జరిగిన రెండ్రోజుల్లో ట్రంప్ ఆదేశాలతో మిలటరీ డజన్ల కొద్దీ విమానాలు, సాయుధ బలగాలతో గాలింపు చర్యలు జరిపి ఎట్టకేలకు అతన్ని కాపాడింది. ఈ స్పెషల్ రెస్క్యూ ఆపరేషన్‌లో వందలాది సైనికులు పాల్గొన్నట్టు అధికారులను ఉటంకిస్తూ జజీరా వార్తాసంస్థ తెలిపింది. ఇరాన్‌లోని ప్రమాదకరమైన పర్వతాల్లో ఎయిర్‌మెన్‌ను గుర్తించి సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చినట్టు పేర్కొంది. అర్ధరాత్రి చీకట్లో మొదలైన ఆపరేషన్ తెల్లారి ముగిసినట్టు తెలిపింది. మధ్యలో కాల్పులు చోటుచేసుకున్నప్పటికీ ఎయిర్‌మెన్‌ను అమెరికా మిలటరీ సురక్షితంగా వెనక్కి తెచ్చినట్టు చెప్పింది. ఎయిర్‌మన్ తలదాచుకున్న ప్రదేశాన్ని ఇరాన్ బలగాలు గుర్తించకుండా యూఎస్ విమానాలు బాంబులు జారవిడుస్తూ, కాల్పులు జరుపుతూ ఆపరేషన్ నిర్వహించింది. రెండ్రోజులుగా ఈ ఆపరేషన్ సాగిస్తూ వచ్చింది. శుక్రవారంనాడు విమానం కుప్పకూలడంతో బయటపడినప్పటి నుంచి ఎఫ్-15 పైలట్, వెపన్స్ సిస్టమ్ అధికారి తమ కమ్యూనికేషన్ సిస్టంల ద్వారా సంప్రదింపులు సాగించినట్టు యాక్సియోస్ ఒక కథనంలో పేర్కొంది. అమెరికా రెస్క్యూ ఆపరేషన్‌లో వాయిసేనకు చెందిన బ్లాక్ హాక్ హెలికాప్టర్‌పై ఇరాన్ దాడి జరిపిందని, సిబ్బంది గాయపడినప్పటికీ ముందుకు ఎగురుతూ వెళ్లిపోయిందని, వెపన్స్ సిస్టమ్ అధికారి ఉన్న లొకేషన్‌ను గుర్తించి, కాపాడేందుకు ఒకరోజు పైనే పట్టిందని తెలిపింది. దీనికి ముందు అతనిని గాలించేందుకు సీఐఏ తన శక్తిసామర్థ్యాలను ఉపయోగించి లొకేషన్ కనుకొంది. దానిని వైట్‌హైస్, యూఎస్ మిలటరీకి షేర్ చేసింది, దీంతో పెంటగాన్ శనివారం రాత్రి రెస్క్యూ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించింది. అమెరికా సైన్యం మరో సాహస పైలట్‌ను సురక్షితంగా కాపాడిందని, తమ రక్షణ చర్యలకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతోనే దీనిని ఇంతవరకూ బహిర్గతం చేయలేదని ట్రంప్ ప్రకటించారు. ఏ ఒక్క అమెరికన్ యోధుడిని తాము ఒంటరిగా వదిలిపెట్టేది లేదని. ఇది అమెరికన్ ప్రజలు, రిపబ్లికన్లు, డెమోక్రాట్లు, ప్రతి ఒక్కరి గర్వించదగిన సందర్భమని అన్నారు.

# మత్తు పదార్థాలు సేవిస్తూ అడ్డంగా బుక్కయ్యారుగా..

-మొదటిపేజీ తరువాయి

గోల్కొండలోని తారామతి బరదారిలో శనివారం అర్ధరాత్రి ఇంటర్నేషనల్ డీజే 'వీశీతీవ ఎ్ఘ్రుఅ ఖీతీఅవఅఅం' పేరుతో పార్టీ జరిగిందని ఈగల్ టీమ్ తెలిపింది. ఆ డ్రగ్స్ పార్టీపై రైడ్ చేసినట్లు పేర్కొంది. గోల్కొండ పోలీసులు, ఈగల్ ఫోర్స్, నార్కోటిక్స్ టీమ్స్ సంయుక్తంగా దాడులు చేసినట్లు వెల్లడించింది. పార్టీలో మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తమకు పక్కా సమాచారం వచ్చిందని పేర్కొంది. ఈ మేరకు పార్టీపై రైడ్ చేసి 35 మందికి డ్రగ్ డిటెక్షన్ కిట్లతో పరీక్షలు చేసినట్లు వెల్లడించింది. ఇందులో ఆరుగురికి పాజిటివ్‌గా వచ్చిందని.. వారిలో ఐదుగురు గంజాయి, ఒకరు అంఫెటమిన్ తీసుకున్నట్టు నిర్ధారణ అయ్యినట్లు ఈగల్ టీమ్ తెలిపింది. దీంతో వారిపై చీఊూా చట్టం కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వెల్లడించింది. అరెస్టయిన వారిలో డీజే ప్లేయర్, వ్యాపారులు, ఓ మోడల్ ఉన్నట్లు పేర్కొంది.వీరంతా డ్రగ్స్ తీసుకున్నట్లు విచారణలో అంగీకరించారని తెలిపింది. డ్రగ్స్ నెట్‌వర్క్ పై ఈగల్ టీమ్ దర్యాప్తు కొనసాగుతోందని చెప్పింది.

# కోటగిరిలో ఘనంగా ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-కాంగ్రెస్ సిపిఐ మండల నాయకుల ఆధ్వర్యంలో**

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5.

కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మిత్రపక్షమైన సిపిఐ కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి కార్యకర్తలు నాయకులు ఆయనకు జన్మదిన వేడుక శుభాకాంక్షలు తెలిపారు. కేక్ ను సంతోషంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ మాట్లాడుతూ..... జనం మెచ్చిన జననేత బడుగు బలహీన వర్గాల నాయకుడు ఏనుగు రవీందర్ రెడ్డి అని అన్నారు .బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకు కష్టాలలో తోడుంటూ కాంగ్రెస్ కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపుతూ ఏ సమస్య వచ్చిన నేనున్నాని అని ముందుకు వస్తున్న నాయకుడు ఎనుగు రవీందర్ రెడ్డి అని పేర్కొన్నారు. అలాంటి నాయకుడు దొరకడం బాన్సువాడ ప్రజల అదృష్టమని రాబోయే రోజుల్లో ఏనుగు రవీందర్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గం ప్రజలు




పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఏ. విట్టల్ గౌడ్ ఎండి. వాజిద్ వార్డ్ నెంబర్ సోహెల్ కోటగిరి గ్రామ అధ్యక్షులు ఆనంద్ బీసీ మండల అధ్యక్షులు కూచి సాయిబాబా సిపిఐ నాయకులు నల్ల గంగాధర్ రాజు నీలి శంకర్ మిర్జాపూర్ గ్రామ అధ్యక్షుడు ముని వీర్ వీరేశం సాకలి రాజు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్‌రాం ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలీ

**-మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్**

**-మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 ఏప్రిల్

బాబూ జగ్జీవన్‌రాం ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ పేర్కొన్నారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు యం. గంగాధర్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ 119 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు,పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం గంగాధర్ మున్సిపల్ కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవలందించారని తెలిపారు. ఆధ్యాత్మిక భావన, సమాజసేవకోసం పాటు పడిన వ్యక్తి అని పేర్కొన్నారు. 1946 నాటి నెహ్రూ మంత్రి వర్గంలో పనిచేశారన్నారు. అనంతరం పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు తోడుపునూరి శివరామకృష్ణ, బుజరంపేట అరుణ సిద్ధిరాములు,ఎరుకల నర్సింలు, ఎండి. మన్సూర్ అహ్మద్, నాయకులు కొరివి రాములు, గోదల సాయిరాం ప్రవీణ్ గౌడ్, సయ్యద్ ఉమర్, ప్రవీణ్ దేవుళ్ళ నాయక్ స్వరూప, బాలరాజు యాదవ్, నాగరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి

ముధోల్:05ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లో మోచి సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా ఆదివారం జరుపుకున్నారు. స్థానిక సర్పంచ్ షబానా ఏజాజుద్దీన్ , నాయకులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సామాజిక న్యాయం, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. రక్షణ,వ్యవసాయ, కార్మిక శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టిన మహానీయులన్నారు. దళిత, బహుజన వర్గాల కోసం రాజకీయాల్లో సామాజిక న్యాయం చేసిన వ్యక్తి అని కొనియాడారు. అణగారిన వర్గాల సమానత్వం కోసం ఎంతో కృషి చేశారని పేరొన్నారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్, పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, విడిసి అధ్యక్షులు విట్టల్, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు రోళ్ళ రమేష్, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, మోచి సంఘ అధ్యక్షులు



భూమన్న, ఉపాధ్యక్షులు సాయిలు, సెక్రటరీలు అబ్బయ్య, సురేష్,షమీమ్, నాయకులు తాటివార్ రమేష్,శ్రీకాంత్, రమేష్, భూమేష్, విట్టల్, కమలాబాయి, రవి, పోశెట్టి, గంగాధర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక--మట్టి దోపిడీ ఆపాలి: బీఎస్పీ నేత కురిమెళ్ళ శంకర్

**-పాడి, పంట రైతుల ఆవేదన**

**-జెసిబిలతో రాత్రివేళ తవ్వకాలు, ఎదురు మాట్లాడితే బెదిరింపులు**

కొత్తగూడెం ఆర్‌సి, ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ పరిధిలోని వాగుల్లో అక్రమంగా ఇసుక, మట్టి తవ్వకాలు రోజురోజుకు పెరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో జెసిబిల సహాయంతో భారీగా తవ్వకాలు జరుపుతూ వాగు సహజ స్వరూపాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోతున్నాయని, వర్షాకాలంలో వరదల సమయంలో వాగు తీరాలు కూలిపోయే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. వాగు మట్టిని విచక్షణారహితంగా తొలగించడం వల్ల నేల బలహీనమై పంట పొలాలు నష్టపోతుండగా, బావులు, బోర్లు ఎండిపోవడంతో సాగునీటి కొరత తీవ్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ట్రాక్టర్ యజమానులు సిండికేట్‌గా ఏర్పడి లక్షల రూపాయల అక్రమ వ్యాపారం కొనసాగిస్తూ, ఎదురు మాట్లాడిన రైతులను బెదిరిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. తెల్లవారుజామున ట్రాక్టర్ల రాకపోకలతో శబ్ద కాలుష్యం పెరిగి ప్రజలు నిద్రలేక ఇబ్బందులు పడుతుండగా, రోడ్లు దెబ్బతింటూ దుమ్ము కాలుష్యం కారణంగా ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని చెప్పారు. ట్రాక్టర్ శబ్దాల వల్ల పాడి పశువులు భయంతో మేత తినకపోవడంతో పాలు కూడా తగ్గిపోయాయని పాడి రైతులు వాపోతున్నారు. వాగులో ఏర్పడిన ప్రమాదకర గుంతల కారణంగా పశువులు పడి మరణించిన ఘటనలు పలుమార్లు జరిగాయని, గతంలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినప్పటికీ తవ్వకాలు ఆగకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడు కురిమెళ్ళ శంకర్ తీవ్రంగా ఖండించారు. అక్రమ




ఇసుక, మట్టి దోపిడీపై అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాగుల పరిరక్షణతో పాటు రైతుల జీవనోపాధిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొలను సంతోష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 5 ( తెలంగాణ పత్రిక).

హనుమకొండ బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి తండ్రి మృతిహనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి తండ్రి, వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన కొలను మధుసూదన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పాడి ఉదయ నందన్ రెడ్డి, కొలను మధుసూదన్ రెడ్డి చిత్రపటానికినివాళులర్పించారు. మృతుని పెద్ద కొడుకు కొలను సుభాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొలను మధుసూదన్ రెడ్డి మరణం కుటుంబానికి, గ్రామానికి తీరని లోటని మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొన్న బీఎస్పీ నాయకులు

**-ఐక్యతతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం: కురిమెళ్ళ శంకర్**



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో గ్రామ దేవత బొడ్రాయి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఉత్సవాల్లో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు కురిమెళ్ళ శంకర్, కుమార్ ఆదర్శ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురిమెళ్ళ శంకర్ మాట్లాడుతూ గ్రామ దేవతల పూజలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని తెలిపారు. గ్రామ ప్రజలు ఐక్యతతో ఉండి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి బీఎస్పీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఇలాంటి ఉత్సవాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని, యువత సామాజిక సేవలో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ లో డ్రైవింగ్ లైసెన్స్ కు కొత్త నిబంధనలు




ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక)

రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం డ్రైవింగ్ లైసెన్స్ జారీ విధానంలో కీలకమైన మార్పులు చేసింది. ఇప్పుడి వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే రెండు దశల విధానం అమలులో ఉండే ది. కానీ, ఇకపై మూడు దశల విధానం ద్వారా మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ పొందేలా గైడ్ లైన్స్‌ను రూపొందించారు. బాధ్య తాయుతమైన డ్రైవర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. మూడంచెల విధానం సుప్రింకోర్టు మార్గ దర్శకాలను అనుసరించి ఈ విధానాన్ని రూపొందించారు. ఈ కొత్త విధానం ప్రకారం, లెర్నర్ లైసెన్స్ కోసం ధరఖాస్తు చేసుకోవాలి అంటే మొదట అభ్యర్థులు ప్రభుత్వం నిర్వహించే ఆన్‌లైన్ రోడ్డు భద్రతా అవగాహన కోర్సును పూర్తిచేయాలి. ఈ కోర్సు మొత్తం మూడు గంటల పాటు ఉంటుంది. ఆరు మాడ్యూల్స్‌గా ఉంటుంది. ఇందులో ట్రాఫిక్ నిబం ధనలు, సురక్షిత డ్రైవింగ్ పద్ద తులు, ప్రమాదాల కారణాలు వంటి అంశాలను స్పష్టంగా వివరించనున్నారు. ఈ పద్దతిలో ప్రత్యేకంగా వీడియోల ద్వారా అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశం. నిజ జీవితంలో జరిగిన రోడ్డు ప్రమాదాల దృశ్యాలను చూపిస్తూ డ్రైవర్లు చేస్తున్న పొరపాట్లను అర్థమయ్యే లా వివరిస్తారు. చేస్తున్న తప్పులతో పాటు, అద్దాల వినియోగాన్ని కూడా తెలి యజేస్తారు. అంతేకాదు, ఓవర్‌టేకింగ్ చేసే సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు. రాత్రి డ్రైవింగ్ విధానం వంటి అంశాలు ఇందులో ఉంటాయి. యూనిక్ నంబ ర్ ఈ కోర్సు పూర్తయ్యాక అభ్యర్థులకు ఓ యూనిక్ సర్టిఫికేట్ నంబర్‌ను ఇస్తారు. ఈ నంబర్ ఉన్నవారికే ఎల్‌ఎల్‌ఆర్ కోసం అప్లై చేసుకుంటారు. దీన్నిబట్టి అభ్యర్థులు ఈ ఆన్‌లైన్ కోర్సు పూర్తి చేయకుండా లైసెన్స్ ప్రక్రియలో ముం దుకు వెళ్లడం అసాధ్యమని చెప్పాలి. అయితే, ఈ పరీక్షను ఇంటినుంచే కంప్యూటర్ ద్వారా లేదా గుర్తింపు పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో కూడా పరీక్షను రాయ వచ్చు. దళారీల ప్రభావం తగ్గి వ్యవస్థలో పార దర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నా రు. భారీ ప్రమాదాలు దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 1.7 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. అనుభవం లేని డ్రైవర్లు, ట్రాఫిక్ నిబంధనలు తెలియకపోవడం ఈ ప్రమాదాలకు కారణాలుగా మారుతున్నాయి. ప్రమాదాలను వీలైనంత వరకు తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, మూడంచెల విధానం అమలులోకి రావడంతో ఇక నుంచి లైసెన్స్ పొందడం కొంత మేర కఠినంగా మారినా, ప్రజల భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతున్నది. డ్రైవర్లు రోడ్డుపైకి రావడానికి ముందు సరైన అవగాహన కలిగి ఉండటం ముఖ్యమని ఈ కొత్త విధానం తెలియజేస్తోంది.

# బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి





-మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి
-జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్ 05 ( తెలంగాణ పత్రిక )

మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆదివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు. చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జీవితాన్ని దేశానికి అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అదనపు కలెక్టర్ కోనియాడారు. చిన్న తనం నుంచే అంటరానితనం వ్యతిరేకంగా పోరాటం చేశారని, అతి చిన్న వయస్సులో కేంద్ర మంత్రి గా పని చేశారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొని జైళ్ళ జీవితాన్ని గడిపారన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని, రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించారని, 30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రిగా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రి గా పని చేశారని తెలిపారు. మన రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించారని, అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని, కాలం, ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని, వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు అంతకు ముందు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05, తెలంగాణ పత్రిక




భారత దేశ మాజీ ఉప ప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకువెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ప్రభుత్వ విప్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటలు ఆలపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని, కార్మికులకు మద్దతుగా అనేక పోరాటాలు చేశారని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో ముందుకు సాగుతామని వివరించారు. బాబు జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమారి లోక్ సభ స్పీకర్ గా ఉన్నపుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బిల్లు ఆమోదం పొందిందని గుర్తు చేశారు. ఈ నెలలో మహనీయుల జయంతి వేడుకలు ఉన్నాయని, ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే, 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఉన్నాయని తెలిపారు. ఏడాది సమయంలోపే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయం ఎదుట మహాత్మాజ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారని వెల్లడించారు. సిరిసిల్ల, వేములవాడ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహనీయులు సేవలు గుర్తు చేస్తూ వారు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పీడీ హౌసింగ్ వెంకట మాధవ రావు, మైనింగ్ ఏడీ క్రాంతి కుమార్, ఉద్యానవన అధికారి శరత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరు పట్టణ బిజెపి అధ్యక్షుడిగా బొందుగుల భాస్కర్ నియామకం




భిక్కనూరు ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఇందులో భాగంగా బిజెపి పట్టణ అధ్యక్షుడిగా బొందుగుల భాస్కర్ నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ ముఖ్య నాయకులు ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల పక్షాన పోరాడటమే నా లక్ష్యం: భాస్కర్ నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షుడు బొందుగుల భాస్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన కామారెడ్డి శాసనసభ సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి గారికి, బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి,వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాటితోపాటు కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల కోసం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేసి, అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూస్తానని తెలిపారు. భిక్కనూరు పట్టణ కేంద్రంలో బిజెపిని మరింత పటిష్టం చేసి, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తోడేంగల హరీష్, వార్డు సభ్యులు హౌజి కరణ్, బత్తుల గంగారం,బత్తుల సాగర్, యాద గౌడ్, గంధం సురేష్, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని నూతన అధ్యక్షుడికి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



చండూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5

నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండలంలో స్వాతంత్ర్య సమరయోధులు, భారత తొలి దళిత ఉప ప్రధానమంత్రి, దళిత జాతి అభివృద్ధికై ఎంతో కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు మాదిగ సంఘాల నాయకుల ఐఖ్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఐఖ్య వేదిక నాయకులు కురుపాటి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మెయిన్ సెంటర్ లో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన బాబూజీ ఎన్నో అవమానాలు ఎదురైనా దళిత జాతి అభివృద్ధి కోసం, సామాజిక సమానత్వం కోసం ఎంతో కృషి చేశారని, స్వతంత్ర భారతదేశంలో కేంద్ర మంత్రిగా, తొలి ఉప ప్రధానమంత్రిగా సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ గారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదిగలు ఏ పార్టీలో ఉన్నా, ఏ సంఘంలో పనిచేస్తున్నా జాతి ప్రయోజనాల కోసం సమిష్టిగా, ఐఖ్యతతో పనిచేయాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు కురుపాటి సుదర్శన్, ఇరిగి వెంకటేశం, అన్నెపర్తి యాదగిరి, ఇరిగి శంకర్, ఆడెపు పరమేష్, కురుపాటి శ్రవణ్, శాక నర్సింహా, రామ్మోహన్, బుచ్చాల ప్రవీణ్, తాడిశెట్టి సంతోష్, ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ గా అంకం మౌనిక



నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 05

నిన్న ఘర్షణ జరిగి వాయిదా పడ్డ మున్సిపల్ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని ఎస్పీ జానకి షర్మిల గారు ఈరోజు ఖానాపూర్ పట్టణంలో 144 సెక్షన్ విధించి మున్సిపల్ ఎన్నికను విజయవంతం చేశారు. నిన్న చిన్న ఘర్షణ మధ్య ఆగిపోయిన ఖానాపూర్ మున్సిపాలిటీ ఎలక్షన్, ఇవ్వాలా పూర్తి అయింది. బీ ఆర్ ఎస్ కౌన్సిలర్ మద్దతుతో బిజెపి మున్సిపల్ చైర్మన్ సీటు కైవసం చేసుకుంది. బిజెపి అభ్యర్థి అంకం మౌనికకు బీ ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు మద్దతు తెలుపగా అంకం మౌనిక చైర్మన్గా మరియు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ సాహెబ్ వైస్ చైర్మన్గా ఎన్నికయ్యారు.

## రాత్రి కురిసినవడగళ్ల వానకు చేతికొచ్చిన పంట రాలిపోయే అప్పుల ఉ బిలో కౌలు రైతులు



తెలంగాణ పత్రిక.బోధన్ మండలం. ఏప్రిల్ 5

నిజాంబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ పరిధిలోని పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే షకీల్ మరియు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వెళ్లి పంటలను పరిశీలించడం జరిగింది. సాలూర మండలం.హున్స్ ఖాజాపూర్ మందర్ణ గ్రామాలలో వరి మామిడి మొక్కజొన్న పంటలు భారీగా నష్టపోయాయి అకాల వర్షంతో రైతులను నిండా ముంచేసింది. కోత దశలోకి వచ్చిన వరి పంట మొత్తం నెలకొరిగింది. వరి రైతులు మాకు ఉరి మిగిలింది అని అంటున్నారు ఆరుగాలం పండించిన పంట చేతికి రాకుండా పోయిందని రైతులు ఆత్మహత్య చేసుకుంటామని అంటున్నారు తక్షణమే ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని రైతులు గగ్గులు పెడుతున్నారు. సుమారు 1000. ఎకరాలకు పైగా రాళ్లవానకు పంట దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చేతికొచ్చిన పంట నష్టపోయిందని అప్పులు తిరుద్దామనుకునే సమయానికి రైతులకు కన్నీళ్లు మిగిలాయి రైతుల ఆశలపై అకాల వర్షం పిడుగుల రాళ్ల వర్షం పడడంతో పంట నష్టపోయింది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు బోధన్ ఎమ్మెల్యే శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి గారు రైతులపై దయవుంచి మాకు తగిన న్యాయం చేయాలని వారు అంటున్నారు.

## బోధన్‌లో బాపూ జగ్జీవన్ రావ్ జయంతి మహోత్సవం ఘనంగా. నిర్వహించుకున్నారు

తెలంగాణ పత్రిక బోధన్ ఏప్రిల్ 5

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో భారత మాజీ ఉప ప్రధాని శ్రీ బాపూ జగ్జీవన్ రాం గారి జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం శక్కర్ నగర్ చౌరస్తా వద్ద విస్తృతంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ వికాస్ మహత్ గారు హాజరై, బాపూ జగ్జీవన్ రాం గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆయన సేవలను కొనియాడుతూ, సామాజిక సమానత్వానికి చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వారు:చైర్మన్ తుమ్ పద్మ శరత్ రెడ్డి వైస్ చైర్మన్ ఇలియాస్ అలీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్ గంగాధర్ పట్వారి ఏసీపీ శ్రీనివాస్ ఎమ్మార్వో విట్టల్ జాదవ్





కృష్ణ.జై కిషోర్ కుమార్ నాగయ్య, నాగనాథ్, నాగేశ్వరరావు సీఐ వెంకటనారాయణ అలాగే కార్యక్రమంలో: ఎమ్మార్పీఎస్ నాయకులు పి. పాపారావు, గంగా శంకర్, అంకుదాము బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాండ్ల రవీందర్ యాదవ్ కౌన్సిలర్ లంక రవి, గొర్రెల గంగారం బీజేపీ నాయకుడు బాలరాజ్ విగ్రహ కమిటీ సభ్యులు మందుగుల విద్యాసాగర్, జియారి నాగయ్య, బండారి యాదగిరి మరియు ఇతర ప్రముఖులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బాపూ జగ్జీవన్ రాం గారు సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి చేసిన సేవలు అపారమని, ఆయన ఆశయాలను అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.

## స్టేట్ బీసీ కార్పొరేషన్ సీనియర్ అసిస్టెంట్

### సతీష్ గౌడ్ కు పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



పరకాల గీసుకొండ ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక

గీసుకొండ మండలం గొర్రెకుంట కు చెందిన స్టేట్ బీసీ కార్పొరేషన్ సీనియర్ అసిస్టెంట్ పిల్లల సతీష్ గౌడ్ తండ్రి పిల్లల లక్ష్మయ్య గౌడ్ సంతాప దినోత్సవం ఆదివారం రోజున జరిగింది. ఈ సందర్భంగా కీ.శే. లక్ష్మయ్య గౌడ్ చిత్ర పటానికి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం లక్ష్మయ్య గౌడ్ కుమారులు హైదరాబాద్ బీసీ కార్పొరేషన్ కు చెందిన పిల్లల సతీష్ గౌడ్, పిల్లల రాంబాబుగౌడ్, పిల్లల యుగేందర్ గౌడ్,కుమార్తె గన్నెబోయిన రమ లను పరామర్శించి సానుభూతి తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు పోశాల రాజు గౌడ్,పాలకుర్తి రామ్మోహన్ గౌడ్,పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి కిషోర్ గౌడ్, పాలకుర్తి శ్యామ్ గౌడ్, పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్, పాలకుర్తి రాహుల్ గౌడ్, ఆడేపు సంతోష్,సీస శ్రీధర్ గౌడ్, సీసా రాజు గౌడ్, తదితరులు పాల్గొని వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించి, లక్ష్మయ్య కు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించడం జరిగింది.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం





**-పేదలకు ఇందిరమ్మ ఇండ్లు గొప్ప వరం**
**-మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,**
**-కమిషనర్ ఎల్ మల్లేశం**

చండూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5

చండూరు స్థానిక చండూరు మున్సిపల్ కార్యాలయము నందు ఆదివారం నాడు బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా మున్సిపల్ పాలకవర్గము మరియు కమిషనర్, ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అదేవిధంగా "హ్యాపీ సండే" కార్యక్రమములో భాగంగా ఉదయం: 9:00 గంటలకు గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు స్కూల్ విద్యార్థులతో యోగా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. తదుపరి 3వ వార్డులో డిగ్రీ కాలేజీ ప్రక్కన గంజి భ్రమరాంభ గారి ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమములో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ యోగ చేయడం మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి రోజూ యోగ చేయడం అలవాటు చేసుకోవాలని పాఠశాల విద్యార్థులకు చెప్పారు.మరియు తెలంగాణా ప్రజా ప్రభుత్వశీ ప్రతిష్టాత్మకశీగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం వలన నిరుపేదలకు సొంత ఇంటికల నెరవేరిందని, పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు గొప్ప వరమని అన్నారు. మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ యోగ చేయడంవలన మనసు ఏకాగ్రత మరియు చదువు పైన దృష్టి సాదిస్తారని పాఠశాల విద్యార్థులకు చెప్పడం జరిగింది మరియు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి తెలంగాణా ప్రభుత్వశీ అందిస్తున్న ఆర్థిక సహాయం పేద ప్రజలకు చాల ఉపయోగ పడుతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమములలో వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు శ్రీమతి తెలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కోన్రెడ్డి మధు, కోడి సుష్మవెంకన్న, కటకం రమేష్, అయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ ఇడికూడా వెంకటేష్, వార్డు ఆఫీసర్స్ శ్రీరాములు, సాయి రామ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వీ.అరవింద్ రెడ్డి, బిల్ కల్లెక్టర్స్ మహేష్, రమేష్, మంజుల, మెప్మ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది..

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి

### దుర్మార్గపు చర్య ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 5(తెలంగాణ పత్రిక )



తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి జరగడం రాష్ట్రంలో దుష్ట పాలనకు నిదర్శనం ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూన్నాం ఈ దాడి జరగడం అంటే.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దాడి జరిగినట్టే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిపక్ష నేత కార్యాలయంపై దాడి చేయడం అత్యంత దురదృష్ట కారం,కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విదంగా దాడులు చేసి ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి పూనుకోవడం ప్రజాస్వామ్యాన్నీ కూనిచేయడమే ఇచ్చిన హామీలు అమాలు చేయడం చేత గాక ముఖ్యమంత్రి ఈ విదంగా దాడులు చేయించడం అసమర్ధ కాంగ్రెస్ పాలనకు నిదర్శనం వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన విదంగా బుద్ధి చెప్పడం ఖాయం.

# మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి







**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5

జిల్లాలో డా. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్, భద్రాద్రి కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, డా. బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డా. బాబూ జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో సుదీర్ఘకాలం విశిష్ట సేవలు అందించి, సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ఉన్నత స్థాయికి ఎదగాలంటే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంలో అనేక శాఖలకు మంత్రిగా సేవలందించడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా కూడా సమర్థవంతంగా పనిచేసి ప్రజాసేవకు అంకితభావంతో నిలిచారని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వివక్ష లేకుండా సమానత్వంతో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణు గోపాల్, కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ నాయకులు సాబీర్ పాషా, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. శ్రీలత, జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ దాసరి శ్రీనివాస్, కో-కన్వీనర్లు చదలవాడ సూరి, కూసపాటి శ్రీనివాస్, మంద హనుమంతు, మద్దెల సూరి తదితరులు, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకల్లో

### పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 5(తెలంగాణ పత్రిక )

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఈ రోజు జహీరాబాద్ పట్టణం పస్తాపూర్ గ్రామంలో మరియు కోహిర్ మండలం చింతల్ ఘాట్ గ్రామ చౌరస్తా లో గల బాబు జగ్జివన్ రామ్ గారి విగ్రహాలకు ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై నారోతం పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వై నరోత్తం గారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించిన గొప్ప నాయకుడని కొనియా డారు సామాజిక సమానత్వం విద్యా అభివృద్ధి మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు టి నారాయణ మాజీ జడ్పీటీసీ భాస్కర్ మాజీ కౌన్సిలర్ నామా రవి కిరణ్ నాయకులు శివ కుమార్ యస్ గోపాల్ పురుషోత్తం రెడ్డి జి మల్లేశం యస్ శ్రీనివాస్ చెంగల్ జైపాల్ కౌన్సిలర్లు మహ్మద్ అబ్దుల్లా జాకిర్ యాకుబ్ విజయ్ స్వప్న ప్రవీణ్ కుమార్ సర్పంచ్ లు మశ్చశీదర్ శ్రీనివాస్ రెడ్డి రాజు మాజీ సర్పంచ్ లు స్వామిదాస్ సురేష్ చిన్నా రెడ్డి బండి మోహన్ విజయ్ బాల్ రాజ్ జయరాజ్ బి దిలీప్ సామెల్ రాజ్ కుమార్ సి యం అశోక్ రెడ్డి మేఘనాథ్ ప్రజాప్రతి నిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5.

కోటగిరి మండల కేంద్రంలోని మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని యూత్ అధ్యక్షులు జెండా దినేష్ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహిస్తూ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ జెండాను ఆవిష్కరించారు. ఈ జయంతి సందర్భంగా స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ కోటగిరి ఉమ్మడి మండలాల ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి బిజెపి పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి కోనేరు శశాంక్ బిఆర్ఎస్ నాయకుడు తెల్ల రవికుమార్ సిపిఐ పార్టీ కార్యదర్శి విఠల్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్ విశ్రాంతి ఉపాధ్యాయుడు నాగయ్య మాజీ సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్దు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ జయంతి సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం ఆలు పెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త స్వతంత్ర సమరయోధులు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు మరువలేమని గుర్తు చేశారు. ఆయన జయంతి సందర్భంగా పలువురు నాయకులు ఎమ్మార్పీఎస్ మండల నాయకులకు జిల్లా నాయకులకు జయంతి సందర్భంగా శుభాకాంక్షలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి జగ్జీవన్ రామ్ యూత్ అధ్యక్షులు జండా దినేష్ కన్నం శ్రీను సుధాకర్ నితిన్ కార్తీక్ పండు నాగేష్ అబ్బయ్య లాలయ్య కన్నం సాయిలు దావులయ్య అశోక్ వివిధ మండలాల మాజీ సర్పంచులు వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

-మొక్కజొన్న పంటకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ
-మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట దుగ్గొండి ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ పంటను మధ్యవర్తుల వద్ద అమ్మకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు రూ 2400 వందలు అందించడం జరుగుతుందని రైతులకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్,సర్పంచులు,అధికారులు మండల ముఖ్య నాయకులు గ్రామ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5




సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## యాద్గర్ పూర్ లో బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహ ఆవిష్కరణ

-రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి.



పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5.

కోటగిరి మండలంలోని యాద్గార్ పూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహాన్ని రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి నాడే ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ జయంతి సందర్భంగా స్థానిక సర్పంచ్ తో పాటు కోటగిరి ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోచారం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. బాబు జగ్జీవన్ రామ్ భారత దేశంలో ఒక జాతీయ నాయకుడుగా స్వతంత్ర సమరయోధుడుగా సాంఘిక న్యాయయోధుడుగా అనగారిన వర్గాల ఆశాదీపంగా ఆయన పేరు ప్రతిష్టలు సంపాదించాడన్నారు. ఆయన అంటరాని వారి శ్రేయస్సుకోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత మహా గొప్ప నాయకుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షేక్ గౌస్ గాయక్వాడ్ ఏఎంసి చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి స్థానిక ఉప సర్పంచ్ లాలయ్య మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ మాజీ సర్పంచ్ కృష్ణ ఆనంద్ జలయ్య మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు వివిధ గ్రామాల నాయకులు సూర్యకాంత్ అర్జున్ విట్టల్ పటేల్ స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం మన ఆరోగ్యం

-ఏప్రిల్ 19న అంతర్ముఖ ఆనంద యోగ శిక్షణ శిబిరం ను జయప్రదం చేయండి

ఖమ్మం ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక



ఖమ్మం నగరం: సత్య సాయి ధ్యానమండలి ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 19వ తేదీన ఎంబి గార్డెన్స్ లో బిక్షమయ్య గురూజీ చే సంపూర్ణ ఆరోగ్యం కోసం ఒక్క రోజు అంతర్ముఖ ఆనంద యోగ శిక్షణ శిబిరం నిర్వహించ బడుతుంది ఆ సందర్భంగా సత్యసాయి ధ్యాన మండలి సభ్యులు సన్నాహక సమావేశము నిర్వహించడం జరిగింది అనంతరం ధ్యాన మండలి సభ్యురాలు దామా స్వరూప కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది ధ్యాన మండలి సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# అమ్మ... వన దుర్గమ్మ.. చల్లంగా చూడమ్మా

-ఆదివారం భక్తులతో జనసంద్రమైన ఏడుపాయల క్షేత్రం
-వన దుర్గమ్మకు పలు మొక్కులు చెల్లించుకున్న భక్తులు
-మంజీరా లో పుణ్యస్నానమాచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 05:(తెలంగాణ పత్రిక)

ఎటు చూసినా జనమే జనం.. అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం ఆలయం చుట్టూ పచ్చని చెట్లు, గలగల పారే గంగమ్మ పరవళ్ళు. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గామాత క్షేత్రం ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, సారెతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. వెండి కళ్ళు, కిరీటం, హారంతో అమ్మవారుభక్తులకు శోభాయానంగా దర్శనమిచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలు పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్ల మధ్య బోనాలు, ఒడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వన దుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.



## నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలి

-అత్యంత పారదర్శకంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ పంపిణీ.
-జిల్లాలో 520 రేషన్ దుకాణాలు
-ఏప్రిల్, మే, జూన్ (3) నెలల రేషన్ సరఫరా ఈ నెల 30 వరకు పంపిణి
-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 ఏప్రిల్

మెదక్ జిల్లాలో చౌక దుకాణాల పనితీరు ఆదర్శంగా ఉందని నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం క్షేత్రస్థాయిలో కనపడుతుందని,పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ఎలాంటి వదంతులు అసత్య ప్రచారాలు నమ్మకుండా ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే మూడు నెలల రేషన్ ఈ నెల 30 వరకు పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పతెనగర్ ప్రాంతంలో షాప్ నెంబర్ -04 చౌక ధరల దుకాణాన్ని కలెక్టర్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, పౌరసరఫరాల ఇన్స్పెక్టర్ నరసింహులు, సిబ్బంది నాగరాజు, తో కలిసి ఆదివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ ను తూకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ సిబ్బంది సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 05:

పజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించి సంబంధిత విభాగాల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6 వ తేదీన న ఫుడ్ సేఫ్టీ ఆహార భద్రతపై దృష్టి పెట్టి ఆహార కల్తీ వల్ల వచ్చే జబ్బుల గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు "Eat Right Walk' నిర్వహించాలన్నారు. 7వ తేదీన న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించాలన్నారు. 8వ తేదీ న సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా వర్క్ షాప్ నిర్వహించాలని సూచించారు. 9వ తేదీ న ఎయిడ్స్ అవేర్నెస్ రెడ్ రన్ వాక్ నిర్వహించి అవగాహన కార్యక్రమం చేపట్టాలన్నారు. 10 వ తేదీ న హోమియోపతి అండ్ ఆయుష్ డే సందర్భంగా జిల్లా కేంద్రం లోని గిరిజన భవనంలో యోగా డిమానిస్ట్రేషన్ క్యాంపు నిర్వహించాలని పేర్కొన్నారు. 11వ తేదీన డ్రగ్ నియంత్రణ విభాగం ద్వారా ప్రజలకు మందుల వినియోగంపై అవగాహన, డ్రగ్ అబ్యూస్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలను వివిధ విభాగాల బాధ్యతలను డిఎంహెచ్ఓ వివరించారు. వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఆరోగ్య వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డిఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, డి ఎస్ పి, డిపిఓ వెంకయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డుదారులకు 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

-ఏప్రిల్ నెల (30 రోజులు) పంపిణీ.
-ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ.
-జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 05:

రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా నేపథ్యంలో ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే లబ్ధిదారులకు అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో దాదాపు 1 లక్ష 2 వేలకి పైగా కార్డుదారులకు, ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా 5,490మీం సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించి ,తగు ఏర్పాట్లు చేసినామని దీనిలో భాగంగా ఒకేసారి మూడు నెలలకు సంబంధించి ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉందని, అందువల్ల ఏప్రిల్ నెల (30 రోజులు ) పంపిణీ ఉంటుందని ఆయన ప్రకటనలో తెలిపారు.



# చర్చిల్లో భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

ముధోల్:05ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

ఈస్టర్ పండుగ పురస్కరించుకుని మండలంలోని తరోడ,ఎడ్ బిడ్, విట్టోలి గ్రామంలో గల (చర్చి) ల్లో ఆదివారం వేడుకలు కనుల పండువగా జరుపుకున్నారు. విట్టో లి సీలోయము క్రిస్టియన్ అసెంబ్లీ చర్చిలో పాస్టర్ పొట్టోల్ల రాములు ఆధ్వర్యంలో ప్రార్థనలను చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రబోధిస్తూ గుడ్ ఫ్రై డే రోజు శిలువపై అసువులు బాసిన యేసు ప్రభువు మూడో రోజు సమాధి నుంచి భక్తులకు దర్శనమిస్తాడన్నారు. కాళ్లు, చేతులకు కొట్టిన మేకుల గాయాలను చూసి గుర్తెరిగి యేసయ్య లేచి వచ్చాడని ఆనందోత్సాహాలతో భక్తులుఈస్టర్ (పునరుత్థాన పండుగ)గా జరుపు కొంటారని తెలియజేశారు. ఈస్టర్ వేడుకలను పురస్కరించుకొని చర్చిల్లో పండుగ వాతావరణం నెలకొంది. దీంతో చర్చిలో సామూ హిక అన్నదానం కార్యక్రమంలోభక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ సోలోమాన్, అష్ట మహధు తో పాటు తదితరులు పాల్గొన్నారు



# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**-మహనీయుల ఆశయాలను తూ.చా. తప్పకుండా పాటించాలి.**
**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 05

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం అని, మహనీయుల ఆశాలను నిరంతరం తూచా తప్పకుండా పాటించడమే వారికి మనమిచ్చే గొప్ప గౌరవమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఆదివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి ఉత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సమతవాది, కార్మిక చట్టాల ఆద్యుడు గా దేశానికి చేసిన సేవలను ఆయన చేసిన



కృషిని కొనియాడారు. ఆయన ప్రస్థానం భావితరాలకు ఎంతో స్ఫూర్తి గా నిలుస్తుందని తెలిపారు. మహానుభావుల ఆశలను నిరంతరం చిత్తశుద్ధితో పాటిస్తూ వాటి అమలు కోసం కృషి కృషి చేయడం ద్వారానే వారికి నిజమైన కీర్తి ఘటించినట్టు అవుతుందన్నారు. భారతదేశ సామాజిక, రాజకీయ చరిత్రలో అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తిగా,అతి చిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారని తెలిపారు. కేంద్ర కార్మిక మంత్రిగా అనేక కార్మిక సంక్షేమ విధానాలకు ఎంతగానో కృషి చేశారని



అన్నారు. ఈ సందర్భంగా ములుగు మునిసిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పల చంద్రకళ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన కృషిని గుర్తు చేస్తూ వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, షెడ్యూల్ కులాల అధికారి కొమురయ్య, తాహసిల్దార్ విజయ భాస్కర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన భారతరత్న డా. బాబు జగ్జీవన్ రామ్

**-సామాజిక న్యాయానికి ప్రతీక డా. బాబు జగ్జీవన్ రామ్**
**-జిల్లా పోలీసు కార్యాలయంలో నివాళులర్పించిన ఏఆర్ డీఎస్పీ రంగనాథ్**

మెదక్జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 ఏప్రిల్

ప్రజాస్వామికుడు, స్వాతంత్ర్య పోరాట యోధుడు, మంచి పాలనా దక్షత కలిగిన నాయకుడు, అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన భారత అమూల్య రత్న డా. బాబు జగ్జీవన్ రామ్ ఆని మెదక్ ఏఆర్ డీఎస్పీ రంగనాథ్ అన్నారు.మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఏఆర్ డీఎస్పీ రంగానాథ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతు మహనీయుడు, స్వతంత్ర సమరయోధుడు మరియు గొప్ప సంఘసంస్కర్తగా వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా, ఉప ప్రధానిగా, రక్షణ మంత్రిగా కూడా దేశానికి సేవలు అందించారని అన్నారు. ఆత్మవిశ్వాసంతో తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారని, విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్థ నాయకునిగా గాంధీజీతో కలిసి



స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. మొదటి మంత్రివర్గంలో స్థానం సంపాదించి దేశానికి సేవలు అందించారని, కరువు కోరల్లో చిక్కిన భారతావనికి వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి సహకరించి దేశ ఆహార భద్రతకు పునాది వేశారని అన్నారు. యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్న మహనీయుడి ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని, వారి సేవలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలేందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7 న జరిగే రాష్ట్ర వ్యాప్త మహా ధర్నాకు కార్మికులు ఉప్పెనవలె కదలాలి

**-టీవీఏఈ జాక్ పవర్ ఎంప్లాయ్ యూనియన్ టీజీ రాష్ట్ర ట్రాన్స్కో వైస్ చైర్మన్ వూట్ల ప్రభుదాస్..**

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 5 ( తెలంగాణ పత్రిక).

వరంగల్ జిల్లా హనుమకొండ నక్కలగుట్టలో ఏప్రిల్ 7 తేదీ మంగళవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కార్మికులు నిర్వహించబడుతున్న మహా ధర్నా కార్యక్రమానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కార్మిక సోదర సోదరీమణులు అందరూ---ఆర్టిజన్ కార్మికులు, ఎస్పిఎం కార్మికులు, అన్మాడ్ కార్మికులు, పీస్ రేట్ వర్కర్స్, స్పాట్ బిల్డర్స్, భూములు ఇచ్చి సబ్స్టేషన్లలో పనిచేస్తున్న ఆపరేటర్లు, ఇతర కార్మికులందరూ,నల్ల చొక్కాలు ధరించి భారీ ఎత్తున హాజరై,ఈ చారిత్రాత్మక ధర్నాను ఘనవిజయం చేయాలని గట్టిగా పిలుపునిస్తున్నాము. ఇది సాధారణ ధర్నా కాదు,ఇది కార్మికుల ఆత్మగౌరవ పోరాటం!ఇది మన హక్కుల కోసం గర్జించే మహా ఉద్యమం. ఇది మన భవిష్యత్తును నిర్ణయించే కీలక సమరం!ఒక్కొక్క కార్మికుడు పది మందిని తీసుకురావాలి. ప్రతి కార్మికుడు ఒక జెండాగా మారాలి. ప్రతి అడుగు పోరాటానికి అగ్నికణంలా మారాలి.మన ఐక్యతే మన బలం -- మన పోరాటమే మన విజయం! జై కార్మిక ఐక్యత! జై జేఏసీ! జై జై కార్మిక శక్తి పోరాడితేనే హక్కులు, సాధిస్తేనే భవిష్యత్! ఒక్కటైతే శక్తి, విడిపోయితే బలహీనతవుతాం.. అందరూ కార్మికులు సంఘటితంగా పోరాడి, మన హక్కులను కాపాడుకుందామ ని తెలంగాణ విద్యుత్ కార్మికుల ఎంప్లాయ్ 1535 యూనియన్ అధ్యక్షులు వజీర్ మద్దతు పలికారని, టీవీఏఈ జాక్ పవర్ ఎంప్లాయ్



యూనియన్ తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్కో వైస్ చైర్మన్ వూట్ల ప్రభుదాస్ మహా ధర్నాను విజయవంతం చేయాలని విద్యుత్ కార్మికులకు పిలుపునిచ్చారు.

# ఫీజుల రియంబర్స్మెంట్ పథకం రద్దుకు ప్రభుత్వం కుట్ర

**-ప్రభుత్వం ఫీజులు ఇవ్వకపోతే కాలేజీ యజమాన్యాలు విద్యార్థుల నుండే ఫీజులు వసూలు చేసుకోవచ్చు అని హైకోర్టు తీర్పు ఇచ్చింది**
**-హైకోర్టు తీర్పుతో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు గుదిబండగా మారానున్నాయి**
**-ఫీజులు రియంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయకపోతే బీసీ మంత్రులు రాజీనామా చేయాలి**
**-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ డిమాండ్**

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 5:(సామాజిక తెలంగాణ):-

బీసీ విద్యార్థుల ఉన్నత చదువుకు భరోసా కల్పించడానికి గత ప్రభుత్వాలతో కొట్లాడి 2008 లో ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని సాధించుకున్నామని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు సంపాదించుకున్న ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగారుస్తున్నాయని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నలగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల విషయంలో గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే తెలంగాణ రాష్ట్రంలోనే తీవ్రని అన్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే సీటు నుండి మొదలుకొని సీఎం సీటు వరకు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఏలుతున్నారని, బీసీలకు కనీసం చదువుకోడానికి కూడా అవకాశం కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారనీ, వేలాదిమంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఉన్నత విద్యకు దూరం అవుతున్నారన్నారు ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూనే, ఇంకొక వైపు ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందన్నారు, ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు ఇటీవల హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు విచారించి ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయకపోతే విద్యార్థుల నుండే అడ్మిషన్ల సమయంలో కాలేజీలు ఫీజులు వసూలు చేసుకోవచ్చని, ప్రభుత్వం నిధులు విడుదల చేసిన తర్వాత విద్యార్థులకు ఆ ఫీజు డబ్బులు తిరిగి విద్యార్థుల కు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందన్నారు, ఈ తీర్పు పేద విద్యార్థుల ఉన్నత చదువులకు గుదిబండలా మారుతుందని ఆయన అన్నారు . నిన్న రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు బీసీలను తీవ్ర గందరగోళంలోకి నెట్టివేసిందని, రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే



హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క స్పందించి ఫీజుల రియంబర్స్మెంట్ విషయంలో ప్రభుత్వ వైఖరి నీ స్పష్టంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇంత అన్యాయం తల పెడుతున్న మౌనంగా చూస్తూ కూర్చున్న బీసీ మంత్రులు తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు బీసీల ప్రయోజనాలకు పాటుపడని పదవులు ఎందుకని ఆయన ప్రశ్నించారు బీసీ బిడ్డలుగా రాజీనామా చేసి ఫీజులు ఇవ్వకుండా, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీలపై నిర్లక్ష్యం వహిస్తున్న అగ్రకుల కాంగ్రెస్ ప్రభుత్వం పై పదవి త్యాగం చేసి తిరగబడాలని బిసి మంత్రులకు పోగుల సైదులు గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్న గౌడ్ పట్టణ అధ్యక్షులు బత్తిని వెంకన్న బీసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



మంగపేట, ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక)

మంగపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని, దళిత వర్గాల ఆశాజ్యోతి, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ సంఘం మండల వ్యవస్థాపకులు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, విగ్రహ ధాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, సలహాదారులు బండ జగన్ మోహన్ రెడ్డి, అయ్యోరి యానయ్య, మరియు జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళిత జాతిలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. కార్మిక చట్టాల రూపకర్తగా, వివిధ శాఖల మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింగారావు, మండల నాయకులు దాసరి ఎల్లన్న, ఎల్.పి. రవి, గాజర్ల రాజు, బూర్గుల సతీష్, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల సంక్షేమం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి

**-జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 ఏప్రిల్



బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూబాబు జగజ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేత అని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన నిబద్ధత, నిజాయితీ, ప్రజాసేవా తపన ప్రతి నాయకుడికి ఆదర్శమని, యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు,తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ డి సంజీవ్, వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజు, వివిధ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల సభ్యులకు పరామర్శ

**-జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్ 05. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం పడమటి తండా గ్రామానికి చెందిన, భూక్య విజయ, గోవిందాపురానికి చెందిన బిజెపి నాయకుడు కన్నూరి మల్లికార్జున్, రాజ్య తండకు చెందిన కొర్ర నరసింహ లు, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి ఇరువురి నివాసముకు వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన, జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్. వారితో పాటుగా మహబూబాబాద్ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు చెల్పూరి వెంకన్న, గుగులోత్ రాంబాబు, గూడూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, బోడ వెంకన్న, కందిక సుమన్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కుప్పనగర్ మెథడిస్ట్ చర్చ్ లో ఘనంగా ఈస్టర్ వేడుకలు

-బ్రదర్ వై సామెల్



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 5(తెలంగాణ పత్రిక )



జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం కుప్పనగర్ మెథడిస్ట్ చర్చ్ లో ఘనంగా ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు ఈస్టర్ క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పండుగ సిలువ వేయబడిన మూడు రోజుల తర్వాత యేసుక్రీస్తు మృతులలో నుండి పునరుత్థానమయ్యాడని (తిరిగి లేచాడని) నమ్ముతూ ఈస్టర్ ఆదివారం నాడు ఈ పండుగను జరుపుకుంటారు ఇది పాపం మరియు మరణంపై జీవం సాధించిన విజయానికి ఆశకు మరియు కొత్త జీవితానికి ప్రతీక ఈస్టర్ పండుగ గురించి ముఖ్య వివరాలు నిజమైన అర్థం యేసుక్రీస్తు పునరుత్థానం ఇది క్రైస్తవ విశ్వాసానికి పునాది సమయం ప్రతి సంవత్సరం వసంతకాలంలో మార్చి 22 నుండి ఏప్రిల్ 25 మధ్య వచ్చే పౌర్ణమి తర్వాత వచ్చే మొదటి ఆదివారం ఈస్టర్ను జరుపుకుంటారు గుడ్ ఫ్రైడే మరియు లెంట్ ఈస్టర్కు ముందు యేసును సిలువ వేసిన రోజును 'గుడ్ ఫ్రైడే'గా జరుపుకుంటారు అలాగే 40 రోజుల ఉపవాసం ప్రార్థనతో కూడిన 'లెంట్' కాలాన్ని పాటిస్తారు వేడుకలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు క్యాండిల్ లైట్ సర్వీసులు నిర్వహిస్తారు ప్రజలు కొత్త బట్టలు ధరించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.

## రాత్రి 11లోపు దుకాణాలు మూసివేయాలీ
## నిబంధనలు అతిక్రమిస్తే కేసులు

-డీఎస్పీ ప్రసన్న కుమార్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 ఏప్రిల్



మెదక్ డివిజన్ పరిధిలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా రాత్రి 11 గంటలలోపు అన్ని దుకాణాలు, వ్యాపార సంస్థలు మరియు ఇతర ఎస్టాబ్లిష్మెంట్లు తప్పనిసరిగా మూసివేయాలని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ గారు స్పష్టం చేశారు. భద్రతాపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.రాత్రి 11 గంటల అనంతరం పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారని, ఆ సమయంలో తెరిచి ఉన్న దుకాణాలు లేదా సంస్థలు గుర్తిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయబడతాయని పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారులు పోలీస్ శాఖతో సహకరించి ఈ నియమాలను కచ్చితంగా పాటించాలని, అందరూ కలిసి మెదక్ పట్టణంలో శాంతిభద్రతలను కాపాడాలని డీఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

## మల్లూరు క్షేత్రంలో భక్తుల సందడి

మంగపేట ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక)



ములుగు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం భక్తులతో కిటకిటలాడుతోంది. సాధారణంగా ఆదివారం సెలవు రోజు కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుండే కాకుండా, దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుండే భక్తుల రాక మొదలవ్వడంతో ఆలయ పరిసరాలన్నీ సందడిగా మారాయి. భక్తులు ముందుగా పవిత్రమైన చింతామణి జలపాతం వద్దకు చేరుకుని, ఆ చల్లని ధారల కింద స్నానాలు ఆచరించి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆ తర్వాత స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉండి, లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రకృతి ఒడిలో, దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో ఉన్న ఈ ఆలయం భక్తులకు అటు ఆధ్యాత్మికంగానూ, ఇటు విహారయాత్ర పరంగానూ మంచి అనుభూతిని ఇస్తోంది. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ సిబ్బంది దర్శనానికి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చూస్తున్నారు. ప్రతి ఆదివారం లాగే ఈ వారం కూడా మల్లూరు క్షేత్రం భక్తుల రాకతో పూర్తి ఆధ్యాత్మిక వాతావరణంలో కనిపిస్తోంది.

# సామాజిక న్యాయమే లక్ష్యంగా కవితక్క నూతన పార్టీ ఏర్పాటు

-నూతన పార్టీ ప్రజల మద్దతుతో తిరుగులేని శక్తిగా ఎదుగుతుంది.

-కరీంనగర్ తెలంగాణ జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరి ప్రసాద్..

కరీంనగర్/వీణవంక ప్రతినిధి,ఏప్రిల్ 5(తెలంగాణ పత్రిక)



వీణవంక మండలానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సాగర్, బహుజన సమాజ్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు మోరే దివాకర్ తోపాటు నాయకులు సోడే చిరంజీవి, పోల హరీష్, జల్లి సునీల్ తదితరులు కవితక్క నాయకత్వం పట్ల విశ్వాసంతో ఆదివారం తెలంగాణ జాగృతిలో చేరినారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ వారికి జాగృతి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.. జాగృతి అధ్యక్షురాలు కవితక్క నాయకత్వంలో ఈనెల 25.న తెలంగాణ జాగృతి ఈ రాష్ట్ర భవిష్యత్తును మార్చే నూతన రాజకీయ పార్టీగా రాబోతుందని వారు అన్నారు. కవితక్క తెలంగాణలో జనంబాట కార్యక్రమం ద్వారా రాష్ట్రమంతటా పర్యటించి ఇక్కడి ప్రజల స్థితిగతులు, ప్రజల జీవన విధానం, ప్రజలు పడుతున్న ఇబ్బందులు, వారికి అందుతున్న నాణ్యతలేని వైద్యం, విద్య, ఇలా కవితక్క స్వయంగా ప్రజల దగ్గర వెళ్ళి అన్ని విషయాలు తెలుసుకోవడం జరిగింది.స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా ఇప్పటికీ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కుడ కల్పించలేదు ఇన్ని రోజులు పరిపాలించిన ప్రభుత్వాలు. అభివృద్ధికి ఆమెడ దూరంలో బతుకుతున్న పేదప్రజలు ఇప్పటికీ కరెంటులేని గ్రామాలు, గిరిజన తండాలు, గుడాలు చూసిన తరువాత కచ్చితంగా విరి భవిష్యత్తు మర్చే విధంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ సామాజిక న్యాయమే అజెండాగా బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధే విధానంగా కవితక్క నాయకత్వంలో వచ్చే రాజకీయ పార్టీ తెలంగాణ భవిష్యత్ ను మార్చే దారిదీపంలా ఉంటుంది. సర్వోదయ తెలంగాణ కోసం నూతన రాజకీయ పార్టీ ప్రతి ఒక్కరి ఇంటిపార్టీగా వస్తుంది. ఇప్పటికే దాదాపు 50 కమిటీల ద్వారా తెలంగాణ ప్రజల అజెండాకు రూపకల్పన జరుగుతుందని. జాగృతి అధ్యక్షురాలు కవితక్క నాయకత్వంలో ఈనెల 25.న మేడ్చల్ జిల్లాలోని మునీరాబాద్ వేదికగా నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావం ఉంటుందని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, అదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్,బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరు శ్రీ రేణుక ఏల్లమ్మ దేవాలయం వద్ద వసతులు లేక భక్తులు ఇబ్బందులు

-దేవాలయం ప్రాంగణంలో బాత్రూం వసతులు లేక భక్తులు మహిళలు ఇబ్బందులు

భిక్కనూరు ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)






మండల కేంద్రమైన భిక్కనూరు పట్టణంలోని శ్రీ రేణుక ఏల్లమ్మ దేవాలయం వద్ద భక్తులకు కనీస వసతులు కరువయ్యాయి. ప్రతి ఆదివారం, మంగళవారం రోజుల్లో చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారు అయితే, ఆలయానికి వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భిక్కనూరు సొసైటీ మాజీ డైరెక్టర్ ఉప్పరి సాయిలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడున్న ఆలయ కమిటీ వారికి డబ్బుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ.. వసతులపై లేదు అని మండిపడ్డారు. ఆలయ కమిటీ వారు భక్తుల నుండి వివిధ రూపాల్లో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని కానీ ఆ స్థాయిలో సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా వందలాది మంది భక్తులు వచ్చే ఈఆలయ ప్రాంగణంలో కనీసం బాత్రూం వసతులు కూడా లేకపోవడం ఆలయ కమిటీ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు. భక్తుల నుండి డబ్బులు తీసుకుంటున్నప్పుడు, వారికి అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత కమిటీపై లేదా అని ఆయన ప్రశ్నించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు మహిళలు, వృద్ధులు కనీస వసతులు లేక నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. తక్షణమే చర్యలు తీసుకోవాలి ఆలయానికి వచ్చే ఆదాయశీలో భక్తుల సౌకర్యార్థం ఖర్చు చేయాలని, తక్షణమే మరుగుదొడ్లు, తాగునీరు వంటి కనీస వసతులను ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆలయ కమిటీ స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని ఉప్పరి సాయిలు డిమాండ్ చేశారు.

# దేశ ప్రజల సంక్షేమం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరవలేనిది

-ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సగౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆనాటి స్వాతంత్ర అనంతరం తొలి ప్రభుత్వంలో ఉప ప్రధాని తోపాటు కార్మిక ఉపాధిశాఖ రైల్వే శాఖ కమ్యూనికేషన్ శాఖ కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ దేశరక్షణ శాఖ మంత్రిగా పనిచేస్తూ అన్ని శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తూ అట్టడుగున నివసిస్తున్న తాడిత ,పీడత, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకోసం పాటుపడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన జయంతి వర్ధంతిలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు వారి యొక్క సేవలను గుర్తు చేసుకుని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్ మాజీ గ్రామ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య వార్డ్ సభ్యులు ఎగదండి స్వామి గ్యార దేవరాజ్ దేవసాని కృష్ణ చిలుక ప్రశాంత్ నేతి కుంట వరలక్ష్మి అంబేద్కర్ సంఘాల నాయకులు శనిగారపు నరేష్ వర్మ ఇరిగిసందీప్ లక్కం నాంపల్లి శంకర్ గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ దేశెట్టి శిల్ప గ్రామపంచాయతీ అటెండర్ గౌస్ ఉద్దీన్ పంతుల వారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బహుజన రాజ్యాధికారం సాధించడమే
# బాబు జగ్జీవన్ రామ్ కు ఇచ్చే ఘణమైన నివాళి

నల్లబెల్లి ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక



దళిత సామాజిక వర్గంలో జన్మించిన బాబు జగ్జీవన్ రాం ఎన్నో కష్టాలు అనుభవించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా , స్వాతంత్ర్య సమరయోధుడుగా ఉపప్రధానిగా నలభై ఏండ్లుగా ప్రజాప్రతినిధిగా ఎదిగిన జగ్జీవన్ రాం ఆశయాలను సాధించడమంటే దళిత బహుజనులు అధికారంలోకి రావడమేననీ దళిత బహుజన సామాజిక ప్రజాసంఘాల నాయకులు అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన బాబు జగ్జీవన్ రాం జయంతి కార్యక్రమంలో చింతకింది కుమారస్వామి బట్టు సాంబయ్య,పరికి కోర్నేలు పులి రమేష్ ,లో ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రెయో రాజ్యం కోసం కలలు కన్న జగ్జీవన్ రాం కాంగ్రెస్ లో ఉన్నత పదవుల్లో ఉన్నప్పటికీ ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఇందిరా గాంధీ విధానాలను వ్యతిరేకిస్తూ బయటకు వచ్చిన బాబు జగ్జీవన్ రాం సాహసోపేతమైన రాజకీయ విధానాలను అవలంభించాడన్నారు. నేడు నాటి రాజకీయ విలువలు పతనమైన ఈ పరిస్థితుల్లో బాబు జగ్జీవన్ రాం ఆశయాలు నేటి దళిత బహుజనులు ఆదర్శవంతమైనవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల రవి, కడియం క్రాంతి కుమార్, కన్నం రవిచంద్రన్, కన్నం పవన్ , నాగెల్లి ప్రకాష్ , భూస కుమారస్వామి మొలుగు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# గొల్లపల్లి పూసల సంఘం ఆధ్వర్యంలో జిల్లా పూసల సంఘం కమిటీ సభ్యులకు సన్మానం

**-ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ జిల్లా పూసల సంఘం అధ్యక్షుడు మద్దివేణి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మద్దివేణి శ్రీధర్ కు సన్మానం**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05, తెలంగాణ పత్రిక**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి పూసల సంఘం ఆధ్వర్యంలో నేడు నూతనంగా ఎన్నుకోబడిన రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యులు రాజన్న సిరిసిల్ల జిల్లా పూసల సంఘం అధ్యక్షుడు మద్దివేణి లక్ష్మణ్ మరియు ప్రధాన కార్యదర్శి మద్దివేణి శ్రీధర్ లకు గొల్లపెల్లి పూసల సంఘం ఆధ్వర్యంలో నేడు వారికి ఘన సన్మానం చేశారు ఒక సంఘం నుండి ఇద్దరు వ్యక్తులు జిల్లా స్థాయిలో ఉన్నత పదవులు పొందడం గర్వకారణం అని అందులో ముఖ్యంగా జిల్లా పూసల అధ్యక్షుడిగా మరియు ప్రధాన కార్యదర్శి గా ఒకే సంగం నుండి ఎన్నుకోబడడం గొల్లపల్లి పూసల సంఘం ఐక్యత కు నిదర్శనమని గొల్లపల్లి పూసల సంఘం అధ్యక్షుడు మద్దివేణి కృష్ణ తెలిపారు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఖమ్మం గణేష్ వేములవాడ క్యాషియర్ గా ఎన్నికైన నాగిశెట్టి శ్రీనివాస్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నికైన ఖమ్మం శ్రీనివాస్ లకు గొల్లపల్లి పూసల సంఘం తరఫున గొల్లపల్లి పూసల కుల సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి పూసల కుల సభ్యులు మహిళా సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా 'నవభారత నిర్మాణ శిల్పి' బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుక






**జోగులాంబ గద్వాల జిల్లా (తెలంగాణ పత్రిక)ఏప్రిల్ 05**

మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో ఘన నివాళి జోగులాంబ గద్వాల జిల్లా,ఐజ: భారత మాజీ ఉప ప్రధాని, సామాజిక సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఐజ మున్సిపల్ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అఖిలపక్ష నాయకులు మరియు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని బాబుజీ విగ్రహానికి, మరియు మున్సిపాల కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో జగ్జీవన్ రామ్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ముఖ్యంగా కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు దేశ గమనాన్ని మార్చేశాయని గుర్తుచేశారు. "హరిత విప్లవానికి బాటలు వేసి, దేశాన్ని ఆహార సంక్షోభం నుండి గట్టెక్కించిన మహనీయుడు ఆయన" అని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జ్యోతి , నరసమ్మ , తిరుమలేష్ , ఎరుకలి శివ , మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు , బెడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప , సూర్య వెంకన్న గౌడ్ ఎమ్మార్పీఎస్ ఆంజనేయులు , అంజి , పూజారి అశోక్ , కుమ్మరి బుడ్డన్న మరియు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు


**-చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5**



స్వాతంత్ర్య సమరయోధుడు,నవభారత నిర్మాత,మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఈ రోజు జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ 1908లో బీహార్ రాష్ట్రంలోని ఒక పేద కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి దేశ అత్యున్నత పదవులను అధిష్టించిన మహనీయుడని కొనియాడారు.చిన్నతనం నుండే సమాజంలో ఉన్న కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా గళమెత్తిన ఆయన, విద్యనే ఆయుధంగా మలచుకుని అన్యాయాలపై పోరాడారని పేర్కొన్నారు. స్వతంత్ర భారత తొలి క్యాబినెట్‌లో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగ్జీవన్‌రామ్ కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలను అమలు చేసినట్లు ఎస్పీ వివరించారు.బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ఒక తెరిచిన పాఠశాల వంటిదని,సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని ఎస్పీ అన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సోదరభావం కలిగిన సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత అని ఎస్పీ పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి,దేశ సమగ్రతకు కృషి చేయడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొంటూ,మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్ టౌన్ సీఐ కరుణాకర్, ఎంటిఓ సుధాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్సైలు ప్రవీణ్, రవి, రామకృష్ణ, మనీషాలు పాల్గొన్నారు.

# మండలంలో విచ్చలవిడిగా అక్రమ బెల్ట్ షాపుల జోరు






**-పట్టించుకోనీ ఎక్సైజ్ సివిల్ అధికారులు**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5**

అధికారుల నిర్లక్ష్యం ఉదాసీన వైఖరి కారణంగా గ్రామాలలో విచ్చల విడిగా బెల్టు షాపుల నిర్వహణ కొనసాగుతుంది. గ్రామాలలో అక్రమంగా మద్యం విక్రయాలు కొనసాగుతున్న సదరు అధికారులు తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. సదరు బెల్ట్ షాపుల వ్యాపారులు అందించే మామూళ్లకు తలొగ్గుతున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అడిగేవారు ఎవరన్నా ధీమాతో సదరు వ్యాపారులు దందాను కొనసాగిస్తున్నారు. దీంతో వారు అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే అనుమతులు ఉన్నట్లు వ్యాపారులు మూడు పువ్వులు ముప్పయి ఆరు కాయలుగా దందాను సాగిస్తున్నారు మండలంలో అక్రమ బెల్టు షాపుల దందా ధర్జాగా కొనసాగుతుంది. అక్రమ బెల్టు షాపులను నియంత్రించాల్సిన సదరు ఎక్సైజ్ శాఖ అధికారులు వాళ్ళు ఇచ్చే ముడుపులకు తలొగ్గడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా అక్రమ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామాలలో బెల్టు షాపు లు ధర్జాగా కొనసాగుతున్నాయి. బెల్ట్ షాపులలో వైన్స్‌షాపులను మరిపించే విధంగా మధ్యాన్ని విక్రయిస్తున్నారు. దీంతో యువకులు ఉదయం నుంచే మద్యం మత్తులో ఊగిపోతున్నారు. మద్యం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మద్యాన్ని నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఉదయం 10 గంటలు అయ్యిందంటే చాలు ఎక్కడబడితే అక్కడ గ్రామాల్లో సిట్టింగులు కొనసాగుతున్నాయి.మద్యం మత్తులో ప్రయాణికులకు అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. నత్తనడకన ప్రధాన రహదారి పనులు జరగడం వల్ల వాహనదారులకు మరింత ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం వస్తున్నారు ప్రభుత్వశీ బెల్ట్ షాపులపై ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బెల్ట్ షాపుల నిర్వాహకులు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను విక్రయిస్తూ ఉన్నారు. బెల్ట్ షాపుల నిర్వహణ అరికట్టేందుకు ఎక్సైజ్ అధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని మండలంలోని ఆయా గ్రామాల యువకులు కోరుతున్నారు.

## బోరు మోటర్ ప్రారంభించిన: కౌన్సిలర్ వేముల సంధ్య



**నర్సంపేట ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక**

నర్సంపేట పట్టణంలోని 29వ డివిజన్లో ప్రజలకు నీటి సౌకర్యార్థం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో గత 15 రోజుల క్రితం బోరు వేసి నేడు దానికి విద్యుత్ మోటార్ బిగించగా 29 డివిజన్ కౌన్సిలర్ వేముల సంధ్యా సాంబయ్య గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, వార్డు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తోకల శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ కోట డేవిడ్, సిపిఐ జాతీయ నాయకులు పంజాల రమేష్, మహిళలు శశిరేఖమ్మ కోట పద్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిజుల కార్తీక్ ఎండి వాజిద్ ఎండి నిజాం తదితరులు పాల్గొన్నారు.

# రైతు లేనిదే రాజ్యం లేదు

**-రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేయడమే మా లక్ష్యం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**
**-మొక్కజొన్న రైతులకు బాసట**
**-రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**



**నల్లబెల్లి ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక**

నల్లబెల్లి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ పంటను మధ్యవర్తుల వద్ద అమ్మకుండా,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని సూచించారు.రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు రూ 2400 వందలు అందించడం జరుగుతుందని రైతులకు తెలిపారు..ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, సర్పంచులు, అధికారులు మండల ముఖ్య నాయకులు గ్రామ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట అభివృద్ధిలో కార్యదర్శి సురేష్ కృషి అభినందనీయం



**-జ్వాలా చారిటబుల్ ట్రస్ట్**

**మంగపేట,ఏప్రిల్,05(తెలంగాణ పత్రిక)**

మంగపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి, ఇటీవల బదిలీపై వెళుతున్న సురేష్‌ని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సురేష్ ఇక్కడ పనిచేసిన కాలంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మరియు గ్రామ అభివృద్ధిలో చూపిన చొరవను గుర్తుచేసుకుంటూ ఈ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ.. కార్యదర్శి సురేష్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిబద్ధతతో తన బాధ్యతలను నిర్వహించారని కొనియాడారు. బదిలీపై వెళ్లడం సహజమైనా, ఆయన ఇక్కడ చేసిన సేవలు ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు కష్పముకుందం, సలహాదారులు చాదా మల్లయ్య మరియు కల్లెబోయిన సురేష్ పాల్గొని సురేష్ ని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సయ్యద్ బాబా, ప్రచార కార్యదర్శి,గగ్గూరి మహేష్ తో పాటు ట్రస్ట్ లోని ఇతర సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. కార్యదర్శి సురేష్ తనను అభినందించినందుకు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక



## 2011 హత్య కేసు నిందితుడు కొండపల్లి బుచ్చయ్య అరెస్ట్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలో 2011 సంవత్సరంలో చోటుచేసుకున్న ఒక హత్య కేసులో ముఖ్య నిందితుడైన కొండపల్లి బుచ్చయ్యను ఆదివారం రోజున పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాలలోకి వెళితే, 2011 సంవత్సరంలో వేములవాడలో కొండపల్లి జమునను ఆమె భర్త కొండపల్లి బుచ్చయ్య అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేయబడింది. అనంతరం విచారణ పూర్తయ్యి నిందితుడికి శిక్ష విధించబడినప్పటికీ, కొండపల్లి బుచ్చయ్య చాలా సంవత్సరాలుగా తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో గౌరవ న్యాయస్థానం అతనిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా, పోలీసుల ప్రత్యేక చర్యల ఫలితంగా ఆదివారంఎస్సై రామ్మోహన్, కానిస్టేబుళ్లు గోపాల్ మరియు ఇమ్రాన్ లు కలిసి ప్రజ్ఞాపూర్ వద్ద నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం అతనిని కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది. ఈ సందర్భంగా సిఐ శ్రీ వీరప్రసాద్ నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్సై మరియు సిబ్బందిని అభినందించారు.

## బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు సభ

-సర్పంచ్ సునీల్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ



పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5.

పోతంగల్ మండలంలోని కారేగాం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం గ్రామ సర్పంచ్ నరహరి సునీల్ ఆధ్వర్యంలో బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవత్తు సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సభ ఏప్రిల్ నెల నాలుగో తేదీన సాయంత్రం 4 గంటలకు బషీర్ బాగ్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి ట్యాంక్ బండ్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్రం ముఖ్యఅతిథి డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో కొనసాగుతుందని నరహరి సునీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభ డిమాండ్స్ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఎస్సీలకు 20 శాతం, బీసీలకు 42% ఎస్టీ మరియు ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలనీ వారు పేర్కొన్నారు. మార్వాడిలా వ్యాపార దోపిడీలపై నియంత్రణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ పప్పుల గంగారం కొత్తపల్లి మారుతి సతీష్ కుమార్ చేతనగర్ సునీల్ తిరుమలాపూర్ విజయ్ గ్రామ యువకులు విలాస్, రమేష్, విష్ణు, మహేష్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండల యాదవ సంఘం నేతలను ఘనంగా సన్మానించిన

-జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5



ఖమ్మం నగరంలో ఆదివారం జరిగిన యాదవ కురుమ సంఘం ప్రజా ప్రతినిధుల సన్మాన సభలో తిరుమలాయపాలెం యాదవ కురుమ సంఘం మండల నేతలకు ఖమ్మం రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ సన్మాన కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే గౌరీ వల్లాల నవీన్ యాదవ్ చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగిందని మండల యాదవ రూమ సంఘం అధ్యక్షుడు మేకల సైదులు యాదవ్ కి జల్లేపల్లి గ్రామ ఉపసర్పంచ్ రేఖ భద్రకాళికి సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మేకల మల్లి బాబా యాదవ్ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్ రేఖ రామారావు, అరవింద్, సంతోష్, జాల కిరణ్ కుమార్ సాయి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి

జోగులాంబ గద్వాల(తెలంగాణ పత్రిక)ఏప్రిల్,05





జోగులాంబ గద్వాల జిల్లాలోని సామాజిక సమస్యల పరిష్కారానికి, అన్ని రంగాల్లో అభివృద్ధికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అందరూ కలిసికట్టుగా ముందుకెళదామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ఉప ప్రధానిగా పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతినీ పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వివిధ శాఖల కేంద్ర మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ దూర దృష్టితో దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. మహనీయుల జీవిత చరిత్రలు నేటి పిల్లలకు, భవిష్యత్తు తరాలకు తెలియాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఎంతో అవసరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సీనియర్ సిటిజన్లు, చిన్నారుల సంక్షేమానికి అన్ని సంఘాల నేతలు కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. విద్యాపరంగా వెనుకబడ్డ జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యార్థులు బడి మధ్యలో మానివేసే పరిస్థితులను రూపుమాపాల్సి ఉందన్నారు. సెన్సెస్ కు సంబంధించి మే మొదటి వారం నుంచి ఇండ్ల గణన చేపడుతున్నామని, వచ్చే ఏడాది జనాభా గణన చేసే నాటికి జిల్లా అక్షరాస్యతలో మెరుగుపడేలా అన్ని సంఘాల నేతలు సహకరించాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలని కోరారు. ఇటీవల జిల్లాలో పోక్సో కేసులు పెరుగుతున్నాయని, చిన్నారులపై అఘాయిత్యాల నివారణకు కృషి చేయాల్సి ఉందన్నారు. ప్రతినెల చివరి శనివారం అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహిస్తామని, ఎక్కడైనా అంటరానితనం ఉన్నట్లు తెలిస్తే విజిలెన్స్ కమిటీ ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. పలువురు వక్తలు కోరినట్లు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటుకు, అంబేద్కర్ భవన్ నిర్మాణానికి కృషి చేస్తామని, ఇండోర్ స్టేడియం వద్ద ఉన్న సమస్యలను, ఇతర డిమాండ్లను పరిష్కరిస్తామన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా బ్రిటిష్ వారి నుంచి దేశానికి విముక్తి కలిగించేందుకు పోరాటం చేసినట్లే, జిల్లా సమస్యలను పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పలు సంఘాల నేతలు తెలిపిన సామాజిక సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కలెక్టర్ తో పాటు ఇతర అతిధులు, పలు రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నేతలు ప్రసంగించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తమ పాటలతో అలరించారు. అలాగే ఐడిఓసి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ పలు ప్రజాసంఘాల నేతలతో కలిసి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య, ఎస్సీ సంక్షేమ శాఖ ఈడి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న టి పి సి సి సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణంలోని పాత ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా దళిత ప్రజా సంఘాలు ఎంఎస్ పి ఉద్యమ పార్టీ,ఆర్.పి.ఐ డిబి డిపిఎస్ ,మాలహానాడు జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.. దళిత ప్రజా సంఘాల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ .ఈ సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు..అనంతరం టి పిసిసి సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల హక్కుల కోసం,సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడారనీ,వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు..బాబూజీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం అన్ని వర్గాల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని తెలిపారు. వారు చేసిన పోరాటలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని యువత వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.. ముఖ్యంగా వారు దళిత బహుజనుల అభ్యున్నతికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గాదె వెంకటేశ్వర్లు, కల్లపెల్లి ప్రణయ్ దీప్,జున్ను సాంబయ్య, అందే రవి,ఎస్కే జావిద్, సోల్తి సాయికుమార్ గౌడ్, 22వ వార్డు కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్, పెద్దపల్లి శ్రీనివాస్, కందకట్ల వీరేశం, కందిక యాకయ్య,పంబి వంశీకృష్ణ, నాగెల్లి సారంగం తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రతి రెవిన్యూ గ్రామంలో ఏర్పాటు చేయాలి

-ఏఐకేఎఫ్ అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ రైతు సమాఖ్య రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య?

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక



ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో ని రామచంద్రాపురం రెవిన్యూ గ్రామాలలో మొక్కజొన్న రైతుల కల్లాల సందర్శన ,ములుగు జిల్లా మల్లంపల్లి మండల రెవిన్యూ గ్రామాలు దేవనగరం సోమల తండా మామిడి రేవు పల్లి తండా గ్రామాల రైతులతో మాట్లాడుతు గుండెబోయిన చంద్రయ్య రైతుల బాధలు అడిగి తెలుసుకోనైనది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు లేదని అన్నారు బహిరంగ మార్కెట్లో మధ్య దళారులు 1800 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. రైతులు విత్తనాలు నాలుగు కేజీల సంచికి 2000నుండి 2500 రూపాయలు ఒక ఎకరాకు విత్తనం5000 రూపాయలు ఖర్చుపెట్టి యూరియా బ్లాకులో కొనుగోలు చేసి పెట్టుబడులు పెట్టి నాలుగు నెలలు కష్టపడిపండిస్తే ప్రభుత్వం ప్రకటించిన ఎం ఎస్ పి మద్దతు ధర 2400 రూపాయలు ధర రావటం లేదు మధ్య దళారులు మద్దతు ధర కుకొనుగోలు చేయడం లేదు విత్తనాలు ఎరువులు అమ్మే కాడీనుండి పంట కొనుగోలు వరకు రైతులు మోసపోతున్నారు రైతులేమో అప్పులపాలు అవుతుంటే మధ్య దళారులు కోట్ల రూపాయలు సంపాదించుకుంటునరు రైతుల శ్రమను వారి కష్టాన్ని దోస్కుంటున్నారని ఆందోళన వ్యక్తం చేసినారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలో మార్క్ ఫెడ్ ద్వారా ప్రతి రెవిన్యూ గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఎమ్మెస్ పి ధర 2400 రూపాయలు కింటాలుకు మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినారు తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలు మొక్కజొన్న సాగు చేశారని ప్రభుత్వమేమో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 11 లక్షలు సాగైందని అంటున్నారు ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలు వరంగల్ ఖమ్మం తో పాటు 17 జిల్లాలలో ప్రతి పంట తీవ్రంగా నష్టపోయిన రైతులు మొక్కజొన్న ప్రత్యామ్నాయ పంటగా సాగు చేసినారు. గత మూడు సంవత్సరాల నుండి మిర్చి పత్తి పండించే రైతులు అప్పుల పాలై ముఖ్యంగా కవులు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు . ఈ సంవత్సరం మిర్చి పత్తి పంటలు మానేసి మొక్కజొన్న సాగు చేసినారు ఈసారి మద్దతు ధర అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు మొక్కజొన్న కోతలు ప్రారంభమై15 రోజులు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు దళారులు దోసుకున్నాక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే దళారులే రైతుల పేరు మీద మార్క్ పెద్క అమ్ముతారని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని. ప్రభుత్వానికి సిబ్బంది కొరత ఉంటే మార్క్ పెయిడ్ సంస్థకు ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నాయకులు ఏఐకేఎఫ్ తెలంగాణ స్టేట్ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య మల్లంపల్లి మండల కార్యదర్శి పొర్ల కొమురయ్య రాసర్ల చంద్రమౌళి వడ్లూరి వెంకన్న రైతులు ఆకుల కుమారస్వామి ఏసవేన లక్షణారి బానోతు రాములు ఓజ్జల ఐలయ్య మొర్రి రాజు మహిళా రైతులు రాధక్క ఏషవేనా తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి కాంగ్రెస్ అరాచక పాలనకు నిదర్శనం

**-కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ధ్వజం..**

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 5:(తెలంగాణ పత్రిక):-

గజ్వేల్‌లోని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన అధికార కాంగ్రెస్ పార్టీ తీరుపై నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ అరాచక పాలనకు పరాకాష్ట అని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ. రేవంత్ రెడ్డిపై నమ్మకం సన్నగిల్లింది: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న ఇలాంటి కక్షసాధింపు చర్యల వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం పూర్తిగా పోయిందని భాస్కర్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఇలాగే రెచ్చిపోతే, ప్రజలు తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని. బజార్లలో ఉరికిచ్చి తన్నే పరిస్థితి వస్తుందని ఆయన ఘాటుగా హెచ్చరించారు. విపక్షాలను అణచివేయలనీ దాడులు, ముట్టడిలతో బిఆర్ఎస్ గొంతును నొక్కలేరని, ఇలాంటి భౌతిక దాడులు కాంగ్రెస్ పతనానికి నాంది పలుకుతాయని ఆయన పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, పోలీసు యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయ పబ్బం గడుపుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలను స్వీకరించాలే తప్ప,



దాడులకు దిగడం పిరికిపంద చర్య అని గజ్వేల్ ఘటనకు బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆన్‌సైట్ ఎఫ్. ఐ. ఆర్. సేవలు అమలు

**-గూడూరు పోలీస్ సబ్ ఇన్ -స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్ 05. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలో ప్రజలకు తక్షణ సేవలు అందించాలనే లక్ష్యంతో, మేము "ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్" విధానాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నామని ఎస్ఐబి గిరిధర్ రెడ్డి తెలిపారు. ఈ విధానం ద్వారా బాధితులు వారు ఉన్న ప్రదేశంలోనే వెంటనే ఫిర్యాదు నమోదు చేసే సౌకర్యం కల్పించబడుతోందని అన్నారు. ఇప్పటి వరకు సాధారణంగా ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు నమోదు చేయాల్సి ఉండేది. కానీ ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్. ద్వారా పోలీసు సిబ్బంది స్వయంగా బాధితుల దగ్గరికి చేరుకొని, బాధితుల నుండి వివరాలు సేకరించి, వెంటనే ఎఫ్ఐఆర్. నమోదు చేయడం జరుగుతుందన్నారు. దీని వల్ల సమయం ఆదా అవడంతో పాటు, బాధితులకు సత్వర న్యాయం అందించే అవకాశం పెరుగుతోందని తెలియజేశారు . ఈ సేవ ముఖ్యంగా మహిళలు చిన్నారులపై నేరాలు. లైంగిక నేరాలు (ఫోక్సో) అత్యాచారం తదితరాలు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు వంటి సంఘటనల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఆస్తి సంబంధిత నేరాలు (చోరీ దోపిడీ). వృద్ధులపై నేరాలు. ప్రత్యేక చట్టాల కింద కేసులు (డౌరీ, చైల్డ్ మ్యారేజ్, ర్యాగింగ్ మొదలైనవి). పోలీస్ స్టేషన్కు రాలేని పరిస్థితిలో ఉన్న బాధితులకు సంబంధించిన ఇతర నేరాలు. ప్రత్యేకించి మహిళలు వృద్ధులు అలాగే దూర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని, గూడూరు మండల



ప్రజలు ఈ సేవలను వినియోగించుకొని నిర్భయంగా ముందుకు వచ్చి ఎట్టి పరిస్థితుల్లోనైనా పోలీసులను సంప్రదించాలని, గూడూరు పోలీస్ సబ్ ఇన్ - స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమల అభివృద్ధికి పూర్తి మద్దతు

**-క్షేత్రస్థాయిలో పరిశీలించిన టీజీఎస్పీడీసియల్ సీఎండీ వరుణ్ రెడ్డి**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్05, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పవర్‌లూమ్ పరిశ్రమల అభివృద్ధికి విద్యుత్ శాఖ పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తుందని టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సిరిసిల్ల పర్యటనలో భాగంగా ఆయన స్థానిక పవర్‌లూమ్ (విద్యుత్ మగ్గాల) పరిశ్రమను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మగ్గాల పనితీరు, విద్యుత్ వినియోగ విధానం, ఉత్పత్తి ప్రక్రియలను స్వయంగా పరిశీలించిన సీఎండీ, పరిశ్రమలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ద్వారా విద్యుత్ ఆదా సాధించడంతో పాటు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే అవకాశాలపై అధికారులతో



చర్చించారు. తరువాత నేతన్నలతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన వరుణ్ రెడ్డి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ముఖ్యంగా విద్యుత్ రాయితీలు, లో- ఓల్టేజ్ సమస్యలు నిరంతర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై కార్మికులు తమ విన్నపాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన సీఎండీ, విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



నేతన్నల సంక్షేమం పట్ల కట్టుబడి ఉన్నామని ,పరిశ్రమలకు అవసరమైన నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాను అందించడం టీజీఎస్పీడీసియల్ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు.సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న ఆయన, నేతన్నల జీవనోపాధి మెరుగుదలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి యత్నం ఖండనీయం: కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05, తెలంగాణ పత్రిక

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడానికి యత్నించడం ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్టేనని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నిరసనగా ఆదివారం జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, ఇటీవల టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై దాడులు, ఇప్పుడు కేసీఆర్ కార్యాలయంపై దాడి యత్నం కాంగ్రెస్ పార్టీ అసలు స్వభావాన్ని బయటపెడుతోందన్నారు. ప్రతిపక్షాలపై దాడులు చేయడం ఇదేనా ఇంద్రమ్మ రాజ్యం, ఇదేనా ప్రజా పాలన అని ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగితే దాడులు చేయడం, బెదిరింపులకు పాల్పడడం కాంగ్రెస్ ప్రభుత్వ అసహనానికి నిదర్శనమని అన్నారు. కేసీఆర్ గారు ప్రజల హక్కుల కోసం ప్రశ్నిస్తే దాడులతో అణిచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని మండిపడ్డారు.కేసీఆర్ ఒక మహా వృక్షమని, ఆయనను దెబ్బతీయాలని చేసే ప్రతి ప్రయత్నం విఫలమవుతుందని



తెలిపారు. ఎన్ని దాడులు చేసినా టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భయపడబోరని, ప్రజల హక్కుల కోసం పోరాటం మరింత తీవ్రంగా కొనసాగుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిపక్షాలపై దాడులు పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని అన్నారు.కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దృష్టి మళ్లించేందుకే ఇలాంటి దాడులు చేయిస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.ఎన్ని దాడులు చేసినా టీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని కంచర్ల రవి గౌడ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె అప్రోచ్, ఆరెల్లి వినయ్ కుమార్, లింగంపల్లి ప్రశాంత్, పవన్, హరీష్, శ్రీను, రమేష్, సాయి, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన శెనగాని రాంబాబు గౌడ్

తెలంగాణ పత్రిక ,సూర్యాపేట 5, ఏప్రిల్

సూర్యాపేట స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ నందు వందలాది మంది అభిమానుల సమక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో స్థానిక వాణిజ్య భవన్ సెంటర్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు శెనగాని రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తమ నాయకుడు ముద్దుబిడ్డ కీర్తిశేషులు స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు సర్వోత్తమ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మరియు రాజకీయంగా ఎంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రజాసేవలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులోకి తేవడానికి మన ముందు ఉంటాడని, ఇటువంటి జన్మదిన ఉత్సవాలు ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో దేవుడు ఆశీస్సులతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, చకిలం రాజేశ్వర్, బైరు వెంకన్న, కుమ్మరి కుంట్ల లింగయ్య, అంజద్ అలీ, కుమ్మరి కుంట్ల వేణు, అబ్బాస్, పిడమర్తి శంకర్, వీరమల్ల రవి, దేవరకొండ మారయ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






## ఈస్టర్ పండగ ఏసుక్రీస్తు మరణాన్ని జయించి
# పునరుత్థానం పొందిన దినం



మాడుగుల పల్లి/నల్గొండ/ఏప్రిల్ 5:(తెలంగాణ పత్రిక):-

ఈస్టర్ పండుగ ఏసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచిన పునరుత్తాన దినం ఇది నిరీక్షణ నూతన జీవితం మరియు దేవుని అపారమైన ప్రేమకు చిహ్నం మరణం పై జీవం సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను ఆనందంతో జరుపుకుంటారు. ఈస్టర్ సందర్భంగా కుక్కడం తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో దైవ సేవకులు డాక్టర్ రెవరెన్ హరిబాబు నగరకంటి మరియు సీనియర్ పాస్టర్ ఎన్.వి జాకబ్ మరియు బ్రదర్ ప్రభువరం చిట్యాల చిట్యాల స్పర్జన్ నిలబెట్టుకొని సంఘానికి కావలసిన దేవుని మాటలు బోధించారు. ఈస్టర్ కేవలం ఒక పండగ కాదు ఇది మన జీవితంలో చీకటి తొలగి వెలుగు వచ్చే నిరీక్షణకు సంకేతం పాపం నుండి విముక్తి క్రీస్తు యేసు నందు కొత్త జీవితాన్ని ప్రారంభించే అద్భుతమైన సమయం మనస్సుల పాపాల కోసం సిలువ మరణాన్ని పొంది తిరిగి లేచి యేసు చూపిన ప్రేమ అద్వితీయమైనది ఇట్టి కార్యక్రమంలో సంఘ పెద్దలు స్త్రీలు పురుషులు యవనస్తులు సంఘ సభ్యులు అందరు పాల్గొనే మహిమ పరచడం జరిగింది.

## కామారెడ్డి విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో విజయం

**- అభినందించిన ఉపాధ్యాయులు**

కామారెడ్డి, ఏప్రిల్ 4, ( తెలంగాణ పత్రిక)

కామారెడ్డి పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో 4 వ చదువుతున్న డి. సాన్వికా గ్రాండ్ ఒలింపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిందని ఉపాధ్యాయులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించిందనీ, తన తరగతిలో ప్రథమ స్థానం పొందడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విశిష్ట ప్రతిభ చూపి ఈ విజయాన్ని అందుకుంది. సాన్వికా సాధించిన




ఈ విజయం ఆమె కృషి, పట్టుదల అంకితభావానికి నిదర్శనం అని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

## ఈసారైనా పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేనా



**-ఇండ్ల ఎంపికలో ఇందిరమ్మ కమిటీల పెత్తనం**

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 5 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని 26 గ్రామాలలోని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం వేయి కన్నులతో వేచి చూస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం పేదలు తమ ఇళ్ళను కూల్చుకొని ఎదురుచూస్తున్న, తొలి విడతలో ఎంపిక కాలేదని, రెండో విడత కోసం ఎదురుచూస్తున్నారు.తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పేదలకు పూర్తిగా అన్యాయం జరిగిందని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొన్నిచోట్ల డబ్బులు వసూలు చేశారని గ్రామాలలో పలు ఆరోపణలు ఉన్నాయి. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఒంటరి మహిళలు, వికలాంగులు, భూమిలేని వారు, పూర్తిగా ఇల్లు లేని వారు, నిరుపేదలను గుర్తించాలని ప్రభుత్వం ఆదేశించిన, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు వారికి కావలసిన వ్యక్తులకు కొంతమందిని సెలెక్ట్ చేసినప్పటికీ అందులో గతంలో ఇందిరమ్మ ఇల్లు తీసుకున్నట్లుగా పై అధికారులు గుర్తించగా, వారికి ఇంట్లో రద్దు చేయడం జరిగింది. మరికొన్ని రోజులలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఎంత ఆశతో ఇవ్వబోతుంది. అంతే ఆశతో గ్రామంలో నిరుపేదలు, తొలి విడతలు అందలేదని నిరాశ చెంది, రెండో విడత కోసం ఎదురుచూస్తున్నారు. కానీ, మళ్లీ ఇందిరమ్మ కమిటీల పేరుతో మొండి చెయ్యి చూపిస్తారో.. లేక నిరుపేదలకు నీడనందిస్తారు చూడాల్సిన సమయం. కొన్ని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిరుపేదలను గుర్తించి, వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లలో వారి పేరును పారదర్శకంగా ఎంపిక చేశారు. కొన్ని గ్రామాల్లో మాత్రం ఇందిరమ్మ కమిటీల పేరుతో పైసా వసూల్ కు ఎగబడ్డారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, గ్రామాధికారులు మేల్కొని, నికార్సయిన నిరుపేదలకి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రాధేయ పడుతున్నారు.

## యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు


-జూన్ నాటికి పెండింగ్ పనులన్నీ పూర్తి: ఎస్ఈ బి. బిక్షపతి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05, తెలంగాణ పత్రిక



జిల్లాలో రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరును వేగవంతం చేసినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శాఖ పనితీరుపై కీలక వివరాలు వెల్లడించారు. కేవలం ఐదు రోజుల్లోనే 240 వ్యవసాయ సర్వీసులను మంజూరు చేయడం విశేషమని ఆయన పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం కలిపి కేవలం 1400 సర్వీసులు మాత్రమే మంజూరయ్యాయని, ప్రస్తుతం ఆ వేగాన్ని గణనీయంగా పెంచామని వివరించారు. జూన్ నెల నాటికి పెండింగ్‌లో ఉన్న 2160 సర్వీసులను పూర్తిగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.సర్వీసుల మంజూరుకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, కండక్టర్లు ఇప్పటికే స్టోర్లకు చేరుకున్నాయని, పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఎస్ఈ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.వినియోగదారుల రక్షణ కోసం "జీరో యాక్సిడెంట్స్" లక్ష్యంతో పని చేస్తున్నామని బిక్షపతి తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న లూజ్ లైన్లు, వంగిన స్తంభాలు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ గద్దెలను యుద్ధ ప్రాతిపదికన సవరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పారదర్శక సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## పదిర గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోకి బారి చేరికలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05, తెలంగాణ పత్రిక

తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పరిపాలన విధానాలు నచ్చి,సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయాలనే సదుద్దేశంతో పదిర గ్రామ ఎనిమిదవ వార్డ్ మెంబర్ కళ్యాణి కర్ణ టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.... వీరితో పాటు పెద్ద మల్లేశం గౌడ్, బోడ మల్లారెడ్డి, జవాజి సత్యం గౌడ్,కంచర్ల మల్లేశం, బొల్లి చంద్రం, తీగల శ్రీకాంత్ గౌడ్,కంచర్ల భాస్కర్, కొలనురి భూమయ్య గోపన్న శంకర్, తాళ్ళపెల్లి నవీన్ గౌడ్, గెంట మల్లయ్య,తీగల నాగరాజు కేకే.మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మటి నరసన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ సబేరా బేగం గౌస్, డైరెక్టర్లు గుల్లపల్లి లక్ష్మారెడ్డి, మెండే శీను, జిల్లా కిషన్ సెల్ ప్రధాన కార్యదర్శి వంగోల్ల మల్లారెడ్డి,మండల రెడ్డి సంఘం క్యాషియర్ వంగల శ్రీకాంత్ రెడ్డి,సర్పంచ్ చిర్రం నాగరాజు, పదిర గ్రామ నాయకులు వఞ ఎంపీటీసీ ఉప్పుల నాగరాజు, ఆరుట్ల సత్యం రెడ్డి మూర్తి వెంకటేష్, గండికోట రవి, కుంభాల వెంకట్ రెడ్డి, కంచర్ల శ్రీను తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## వేములవాడలో భీమేశ్వర స్వామి దర్శించుకున్న టీజీఎన్పీడీసియల్ సీఎండీ వరుణ్ రెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పుణ్యక్షేత్రంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని టీజీఎన్పీడీసియల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్ణాటి వరుణ్ రెడ్డి ఆదివారం భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న సీఎండీకి అర్చకులు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో వేద పండితులు వేదోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందజేయగా, సీఎండీ వినయంతో స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ సహాయక కార్యనిర్వహణ అధికారి (ఏఈఓ) శ్రీ జి. శ్రవణ్ కుమార్ స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, వేద పండితులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.ఈ పుణ్యక్షేత్ర దర్శనం ద్వారా ప ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కోసం వేడుకున్నట్లు సీఎండీ తెలిపారు.

# సిరిసిల్ల నేతన్నల హర్షం.. ప్రభుత్వానికి కృతజ్ఞతలు

తెలంగాణ పత్రిక సిరిసిల్ల. ఏప్రిల్ 5.

సెస్ లో సిరిసిల్ల మరమగ్గాల నిర్వాహకుల విషయంలో సత్వరం స్పందించిన ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డికి వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు తాటిపాముల దామోదర్ మరమగ్గాల అనుబంధం సంఘాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు తాటిపాముల దామోదర్ తో పాటు నాయకులు మాట్లాడుతూ సెస్ పరిధిలో ఉన్న మరమగ్గాల నిర్వాహకులకు సంబంధించి అనేక రోజులుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను ,అనుమానాలను ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తొలగించారని అన్నారు. సిరిసిల్లలోని మరమగ్గాల పరిశ్రమ అనుబంధ పరిశ్రమల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల మరమగ్గాల యూనిట్లకు సంబంధించి 25 హెచ్పి ల వరకు 50 శాతం సబ్సిడీతో మూడవ కేటగిరీ నుంచి నాలుగవ కేటగిరికి మార్చనున్నట్లు తెలపడంపై హర్షం వ్యక్తం చేశారు. వీటితోపాటు బ్యాక్ బిల్లింగ్ విషయంలో సానుకూలంగా అధికారులు స్పందించడం కృతజ్ఞతలు తెలిపారు. ఎన్పీడీసీఎల్ అధికారులు తీసుకున్న నిర్ణయం వల్ల సుమారు 600 పైగా మరమగ్గాల యూనిట్లు పెరిగి అవకాశం ఉందని సుమారు 5000 మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. అనేక విషయాలలో ఎన్పీడీసీఎల్ అధికారులు సానుకూలంగా స్పందించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సహకరించిన చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల




నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జ్ కే.కే మహేందర్ రెడ్డి, డి.సి.సి .అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తో పాటు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బూట్ల నవీన్, యెల్దండీ దేవదాస్, సాప గణేష్, రాపెల్లి ప్రసాద్, బండారి అశోక్, పినగాని రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# బడికి డుమ్మా కొడుతున్న టీచర్లు

-బడిలో విద్యార్థులు- బడిబయట టీచర్లు

కామారెడ్డి, ఏప్రిల్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో తరచుగా పాఠశాలకు వెళ్లే టీచర్లు డుమ్మాలు కొడుతూ బడిబాయటే తిరుగుతున్నారు. వారి స్వంత పనులు చేసుకుంటూ పాఠశాల పని సమయాల్లో డుమ్మాలు కొడుతూ పిల్లల చదువుకు ఎగనామం పెడుతున్నారు. ఒకపక్క జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లాలో ఎఫ్ఆర్ఎస్ ను మొదలుపెట్టి ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటించాలని చెబుతుంటే మరోపక్క ఇలాంటి టీచర్లు కలెక్టర్ ను, విద్యాశాఖ అధికారిని సైతం పెడ చెవిన పెట్టి తిరుగుతుండడం కొసమెరుపు. వీరికి విద్యాశాఖలోని ఎంఈఓలు, యూనియన్ లీడర్లు, పై అధికారులు సహకరిస్తుండడం గమనార్హం. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పంచముఖి హనుమాన్ గుడి వద్ద గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తరచుగా డుమ్మాలు కొడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉర్దూ మీడియం పిల్లలు అతి తక్కువగా ఉంటారు. వారికి కనీసం పాటలు చెప్పడానికి టీచర్లు మొగ్గు చూపడం లేదు. ఈ పాఠశాలలో మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులు ఉండగా, శనివారం రోజున ప్రధానోపాధ్యాయుడు అక్బర్, మరొక ఉపాధ్యాయుడు లీవ్ లో ఉన్నారు. ఉన్న ముగ్గురు ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సింది పోయి దానిలో రాథోడ్ శంకర్ అనే ఉపాధ్యాయుడు బయట తన సొంత ఇంటి పనులపై తిరుగుతూ విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తున్నాడు. ఇప్పటికే చాలాసార్లు పాఠశాల పనివేళలో బయట తిరుగుతూ ఉపాధ్యాయులకే తలనొప్పి తీసుకొచ్చారని ప్రధానోపాధ్యాయుడు అక్బర్ చరవాణిలో అన్నారు. బయటికి వెళ్లేటప్పుడు కనీసం మినిట్ బుక్ లో ఏ పని కోసం వెళ్తున్నామో రాసి వెళ్లడం ఉపాధ్యాయుల విధి. కానీ మినట్ బుక్ లో ఏమి రాయకుండానే బయట తిరిగి వచ్చి ఉపాధ్యాయులనే బెదిరిస్తుండడం గమనార్హం. ఆ సమయంలో బయట ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహించాలి అని మిగతా టీచర్లు అనడం గమనార్హం. జిల్లా కేంద్రంలోని నడిబొడ్డున ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే గ్రామాలలో ఏ విధంగా ఉందో




చెప్పనక్కర్లేదు. ఉదయం ఎఫ్ఆర్ఎస్ లో (ఫేస్ రికగ్నైజేషన్ సిస్టంలో) హాజరు నమోదు చేసుకుని బయటకు వెళ్లి సాయంత్రం వచ్చి లాగౌట్ అవుతున్నారు. కొందరు ఉపాధ్యాయులు చేసే ఇలాంటి చేష్టలకు ఉపాధ్యాయ లోకానికి చెడ్డ పేరు వస్తుండడం శోచనీయం. ప్రభుత్వ పాఠశాలను నమ్మి విద్యార్థులను పంపిస్తే విద్యార్థులకు పాఠాలు చెప్పడం పోయి, విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తూ, లక్షల్లో జీతాలు తీసుకుంటూ ఉండే ఇలాంటి ఉపాధ్యాయులపై కలెక్టర్, విద్యాధికారి కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

# రక్తసంబంధం వెనకడుగు

# ఖాకీ బంధం ముందడుగు





-ప్రాణం పోయాక బంధుత్వం ఎక్కడ? చలించి మనిషిని గౌరవించిన ఖాకీ మనసు

-గంగారం పోలీస్ సబ్ ఇన్ - స్పెక్టర్ రవి కుమార్

పెద్దగూడూరు/కొత్తగూడ/ఏప్రిల్05.(తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, లోకం ఎంత వేగంగా మారుతుందో.. మనుషుల మధ్య మమతలు అంతే వేగంగా కరిగిపోతున్నాయి. కన్నవారు, ఉన్నవారు. అంతా మనవాళ్లే అనుకున్నవాళ్లు కూడా కష్టకాలంలో 'మాకు సంబంధం లేదు' అని ముఖం చాటేస్తున్న రోజులివి. కానీ, యూనిఫామ్ వెనుక ఉన్నది కేవలం ఒక అధికారి మాత్రమే కాదు.. అంతకు మించిన ఒక గొప్ప 'మనిషి' అని నిరూపించారు. మహబూబాబాద్ జిల్లా, గంగారం ఎస్ఐ రవి కుమార్. కోమట్లగూడెం గ్రామంలో విషాదం నిండింది. స్థానిక చెరువులో పడి సారయ్య అనే వ్యక్తి మృతి చెందారు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, బంధువులు చెరువు దగ్గరకు చేరుకున్నారు. కానీ, అక్కడే అసలైన విషాదం కనిపించింది. ప్రాణం పోయి నీటిలో తేలుతున్న ఆ మృతదేహాన్ని ముట్టుకోవడానికి.. కనీసం బయటకు తీయడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదు. రక్త సంబంధీకులు ఉన్నా!. "మాకెందుకులే" అని వెనకడుగు వేశారు. చెరువు గట్టున గుమికూడిన జనం. నీటిలో నిశ్చలంగా ఉన్న మృతదేహం. అందరి ముఖాల్లో భయం, సంకోచం... తీయడానికి అప్పుడే రంగంలోకి దిగారు గంగారం ఎస్ఐ రవి కుమార్. సంబంధం లేని పోలీసులు అంటూ విమర్శించే వారందరికీ తన చేతలతోనే సమాధానం ఇచ్చారు. చుట్టూ ఉన్న బంధువులు చూస్తుండగానే, స్వయంగా రంగంలోకి దిగి ఆ మృతదేహాన్ని బయటకు తీశారు. ఖాకీ చొక్కాపై ఉన్న మట్టి మరకల కన్నా!.. ఆయన గుండెలోని మానవత్వం పదింతలు మెరిసింది. పోలీస్ అధికారి చూపిన చొరవను చూసి గ్రామస్థులు కన్నీళ్లు పెట్టుకున్నారు. అయినవాళ్లు ఎంతమంది ఉన్నా? ఏం లాభం? ఆపదలో ఆదుకోని బంధుత్వం కన్నా.. అక్కున చేర్చుకునే మానవత్వమే మిన్న అని ఎస్సై రవికుమార్ నిరూపించారు. ప్రతి ఇంట్లో ఒక పోలీసు ఉండడం అంటే కేవలం రక్షణ కోసం మాత్రమే కాదు. సమాజంలో మనిషిని మనిషిగా ప్రేమించే గుణం ఉంటుందని, గంగారం మండల ప్రజలు ఎస్సై రవికుమార్ కు సెల్యూట్ చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# హనుమాన్ భక్తులను అవమాన పరిచిన అధికార పార్టీ నాయకుడు

-అవమానించిన అధికార పార్టీ నాయకుడిని వెంటనే అరెస్టు చేయాలని
-హనుమాన్ భక్తుల ముకుమ్మడిగా జాతీయ రహదారి పై ధర్నా
-కిలోమీటర్ మేర స్తంభించిన ట్రాఫిక్ జామ్



నర్సంపేట ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక

దుర్భాషలాడారన్న ఆరోపణలతో భక్తులు రాస్తారోకో చేపట్టిన ఘటన నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మహేశ్వరం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... మహేశ్వరం గ్రామంలోని ఆలయ ప్రాంతంలో హనుమాన్ భక్తులు మాలలు ధరించి పూజలు నిర్వహిస్తూ విడిది చేస్తున్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు గుజ్జుల మాధవరెడ్డి చెప్పులు, బూట్లతో ఆలయ పరిసరాల్లో నడవడంతో భక్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు.దీనిపై ఆగ్రహానికి గురైన మాధవరెడ్డి భక్తులను దుర్భాషలాడారని వారు ఆరోపించారు. దీంతో ఆగ్రహించిన భక్తులు నర్సంపేట--వరంగల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ కారణంగా సుమారు ఒక కిలోమీటర్ మేర ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి ఎస్సై అరుణ్ కుమార్ చేరుకుని, సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో భక్తులు ఆందోళన విరమించారు. అనంతరం హనుమాన్ భక్తులు గుజ్జుల మాధవరెడ్డిపై పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.

# బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

-మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 5:(తెలంగాణ పత్రిక)

మిర్యాలగూడ: భారత మాజీ ఉప ప్రధాని అణగారిన వర్గాల ఆశాజ్యోతి "భారత హరిత విప్లవ పితామహుడు" డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పట్టణంలోని వై జంక్షన్ వద్ద గల బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. పార్టీ కార్యాలయంలో నివాళి అనంతరం రెడ్డి కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సుదీర్ఘ కాలం కేంద్ర మంత్రిగా బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు అద్వితీయం. సామాజిక సమానత్వం కోసం ఆయన పడిన తపన నేటి తరానికి స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నబీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి.ఇలియాస్ ఖాన్, దైద సత్యం, దైద వెంకటేష్, గంగుల బిక్షం యాదవ్, మొండికత్తి లింగయ్య, వల్లంపట్ల వినోద్, సుదీర్ కుమార్, ఉబ్బపల్లి కృష్ణ, పందిరి వేణు, తిరందాస్ విష్ణు, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా , బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమకొండలో ఈస్టర్ వేడుకలు

తెలంగాణ పత్రిక వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో 5 ఏప్రిల్




ఈస్టర్ పండుగ అంటే ప్రేమ శాంతి త్యాగానికి ప్రతిగాని సమాజంలో సౌహార్ధం పెంపొందించడానికి ఇలాంటి పండుగలు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండలోని మ్యూజికల్ గార్డెన్లో ఏర్పాటు చేసిన క్రైస్తవుల పవిత్ర పండుగ అయిన ఈస్టర్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా క్రైస్తవులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ 119వ జయంతి

-పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 5:(తెలంగాణ పత్రిక)

భారత రాజకీయ చరిత్రలో ధ్రువతార అణగారిన వర్గాల ఆశాదీపం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని వారి విగ్రహానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ పవిత్రమైన రోజున ఆ మహనీయుని స్మరించుకోవడం మనందరి బాధ్యత బీహార్‌లోని ఒక పేద కుటుంబంలో జన్మించిన బాబుజీ, వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి, గాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని అంటరానితనం నిర్మూలనకు, దళితుల మరియు వెనుకబడిన తరగతుల సాధికారతకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయం అన్నారు. బాబుజీ కేవలం ఒక కులానికో వర్గానికో పరిమితమైన నాయకుడు కాదు, ఆయన ఒక సామాజిక విప్లవకారుడు. సుమారు 32 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేసి, అత్యధిక కాలం క్యాబినెట్ మంత్రిగా ఉన్న రికార్డు ఆయన సొంతం అని అన్నారు. రక్షణ మంత్రిగా 1971 భారత్-పాక్ యుద్ధంలో మన దేశానికి అఖండ విజయాన్ని అందించడంలో ఆయన పాత్ర మరువలేనిది. దేశం ఆహార సంక్షోభంలో ఉన్నప్పుడు వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం ద్వారా భారతదేశాన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా నడిపించారు. నేడు మనం అందరం అనుభవిస్తున్న సామాజిక న్యాయం వెనుక బాబుజీ వంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయి. ఆయన చూపిన బాటలో నడుస్తూ, సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు అందేలా చూడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




# వీణవంక వెంకన్న పుష్కరిణి కి ఆదరణ కరువు

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 5( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని ఎన్నో శతాబ్దాల చరిత్రగాంచిన, అతి ప్రాచీన పురాతన వైష్ణవ దేవాలయమైన శ్రీ పద్మావతి అలివేణి మంగ సహిత వెంకటేశ్వర దేవాలయంకు సమీపాన ఉన్నటువంటి పుష్కరిణి ఆధరణకు నోచుకోలేక దుర్భిక్షంగా మారింది. ప్రతి సంవత్సరం వైశాఖ పౌర్ణమి పర్వదినాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్న,ఆలయ నిర్వాహకులు పుష్కరిణిపై దృష్టి పెట్టకపోవడం వల్ల పుష్కరిణిదుర్భిక్షంగా మారింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళ్యాణ మహోత్సవం, బండ్లు తిరుగుట, రథోత్సవం, దీపోత్సవం వంటి కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరిపి, భక్తులకు చివరి రోజున మహా అన్నదానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీపోత్సవం పుష్కర్ణిలోనే జరగాల్సి ఉండగా, దేవాలయ ఆవరణలో జరుపుతూ, పుష్కరిణి పూర్తిగా మర్చిపోయారు. 2002 సంవత్సరంలో బీభత్సంగా వీచిన గాలి వానలకు వీణవంక మండలం అతలాకుతలం కాగా, పుష్కరిణి ముందునటువంటి ధ్వజస్తంభం పై పుష్కరిణి లోని జలం గాలికి లేచి వచ్చి, రాతి ధ్వజ స్థంభం పై పడగా, అది మూడు ముక్కలుగా విరిగి ఇప్పటికి అలాగే దర్శనమిస్తుంది. అప్పటికే చాలామంది యోగ్యులు, ఋషులు, వేద పండితులు ఆధారం లేని, రాతి ధ్వజ స్తంభం మూడు ముక్కలవ్వడంపై కొంత ఊరు పై కీడు వాటిలిందని సూచనలు చేశారు. వీణవంక పున్నం జాతర 20 సంవత్సరాల క్రితం చుట్టుపక్క గ్రామాల ప్రజలతో భక్తుల రద్దీతో భారీ సందడితో ఐదు రోజులు అంగరంగ వైభవంగా జరిగేదని, చుట్టుపక్కల గ్రామాల వృద్ధులు ఇప్పటికీ చర్చించుకుంటున్నారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయ పుష్కరిణిలో చెట్లను, ముళ్ళ కంపలను వెంటనే తొలగించి,పునర్నిర్మాణం చేపట్టి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహాన్ని వీణవంక గ్రామం పై ఉండేటట్లు, నిత్యం వెంకటేశ్వర స్వామి నామం జపిస్తూ, కలియుగ భగవంతున్ని వేడుకల్లో గ్రామస్తులందరినీ భాగస్వాములు చేయాలని, వీణవంక ప్రజలు, భక్తులు, వెంకన్న భక్తజనం, చుట్టుపక్క గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.



# కామారెడ్డి లో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కామారెడ్డి, ఏప్రిల్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిధిగా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను పాటిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని, సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అతని ఆలోచనలు, ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో అనేక ముఖ్యమైన పదవులు నిర్వహిస్తూ దేశానికి విశిష్ట సేవలు అందించిన నాయకుడని తెలిపారు. ఆయన కేంద్ర మంత్రిగా వివిధ శాఖలను విజయవంతంగా నిర్వహించడమే కాకుండా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాలలో కీలక నిర్ణయాలు తీసుకుని దేశ అభివృద్ధికి దోహదపడ్డారని పేర్కొన్నారు. ముఖ్యంగా భారత రక్షణ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో దేశ భద్రతను మరింత బలోపేతం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే, ఉప ప్రధాని హోదాలో కూడా దేశ పరిపాలనలో కీలక పాత్ర పోషించి ప్రజల విశ్వాసాన్ని పొందారని అన్నారు. ఆయన జీవితాంతం సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేసిన మహానేతగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ మధుమెహన్, గిరి, మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి, ఎస్సి కార్పొరేషన్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, సంఘ సభ్యులు కొత్తపల్లి మల్లన్న, పర్కి ప్రేమ్ కుమార్ కొత్తోల్ల గంగారం - అంబేత్కర్ సంఘం అద్యక్షులు, ?క్యాథం సిద్దిరములు,ఆకుల బాబు అంబేత్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దుభాసి నరేందర్ బట్ట వెంకట రాములు బట్టంకి బాలరాజు-, శివ రాములు వేముల బలారం బాలమణి, గణేష్ నాయక్ సంపత్ గడ్డం బిక్కనుర్ యాదయ్య బోలేశ్వర్--దళిత శక్తి కార్యక్రమ గైని రాజు. సంఘి రాజలింఘం ఎర్ర శివరాజ, జిల్లా గౌ అధ్యక్షులు అంబేత్కర్ సంఘం, రాజనర్స్- మాలమహానాడు రాష్ట్ర నాయకులు అధ్యక్షులు, చాకలి రాజయ్యా -రజక సంఘం, నీల నాగరాజు అధ్యక్షులు బిసి విద్యార్థి సంఘం, విట్టాల్ ముదిరాజ్, జీవీఎంవిట్టాల్ బివిఎంరాష్ట్ర కార్యదర్శి, రాజ్ కుమార్‌సాయి గౌతం ప్రెసిడెంట్ కోగల వెంకట్ స్టేట్ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ ?లక్ష్మి ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జంగం శ్రీశైలం చిట్యాల సాయన్న పత్రీ అశోక్ దళిత శక్తి సమన్వయ కర్త .కంకణాల రమేష్- మాలమహానాడు అధ్యక్షులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుడు, దళితుల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్.ఎర్రబెల్లి స్వర్ణ

తెలంగాణ పత్రిక వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో 5 ఏప్రిల్

ఈ రోజు వారి 118వ జయంతి సందర్భంగా గాంధీ భవన్ హైదరాబాద్ లో ఆయన చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ తన జీవితాంతం అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని, కేంద్ర మంత్రిగా పలు శాఖల్లో సేవలందించి దేశ అభివృద్ధికి తోడ్పడ్డారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమార్ రావు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

